RNI NO: TELTEL2023/46567

# అక్షర వేదం

తెలుగు దినపత్రిక

ప్రతి అక్షరం ప్రజల పక్షం — AKSHARA VEDAM TELUGU DAILY

సంచిక : 308 | సంపుటి : 02 | శుక్రవారం 26-9-2025 | పేజీలు -8 | వెల: రూ. 05.00

**విలేకరులు కావలెను**

తెలంగాణ ప్రాంతం అన్ని జిల్లాల నుండి స్టాఫ్ రిపోర్టర్లు, జిల్లా ఇన్చార్జులు, మండల రిపోర్టర్లు అర్జెంటుగా కావలెను అనుభవం ఉన్నా లేకున్నా తీసుకోబడును

ఎడిటర్ -పందిళ్ల రవీందర్ (9030653934)

తెలంగాణ స్టేట్ బ్యూరో పొన్నం ప్రసాద్ గౌడ్ 9666992524



## ఐరాసలో నాకు అవమానం జరిగింది..

- సీక్రెట్ సర్వీస్ దర్యాప్తు చేపట్టాలి.
- అమెరికా అధ్యక్షుడు ట్రంప్

న్యూఢిల్లీ-

ఐక్యరాజ్య సమితి సర్వసభ్య సమావేశంలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కు చేదు అనుభవం ఎదురైన విషయం తెలిసిందే. ఐక్యరాజ్య సమితికి మంగళవారం సతీమణి మెలానియాతో కలిసి వెళ్లిన ఆయన.. జనరల్ అసెంబ్లీ 80వ సమావేశంలో ప్రసంగించారు. అయితే, జనరల్ అసెంబ్లీలో ప్రసంగించేందుకు వెళ్లే క్రమంలో తనకు ఎదురైన చేదు అనుభవాలపై ట్రంప్ తాజాగా

-మిగతా 2 లో




# నేటి నుంచి మద్యం టెండర్లు

## రాష్ట్రంలో 2,620 షాపులకు నోటిఫికేషన్

- రిజర్వేషన్లకు కుల ధ్రువీకరణ తప్పనిసరి!
- ముందస్తుగానే టెండర్లు నిర్వహిస్తున్న సర్కారు
- అక్టోబర్ 23న లక్కీ డిప్ ద్వారా కేటాయింపు.
- గ్రామాల్లో రాత్రి 10 గంటల వరకు వైన్ షాపులు క్లోజ్
- జిహెచ్ఎంసి పరిధిలో రాత్రి 11 వరకు ఛాన్స్..

హైదరాబాద్

తెలంగాణ రాష్ట్రంలో కొత్త మద్యం దుకాణాల ఏర్పాటు, కేటాయింపు ప్రక్రియకు సంబంధించిన మార్గదర్శకాలను ప్రభుత్వం తాజాగా జారీ చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మొత్తం 2,620 మద్యం దుకాణాల లైసెన్సుల కోసం (శుక్రవారం) దరఖాస్తుల స్వీకరణ మొదలు కానుంది. ఈ దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ అక్టోబర్ 18వ తేదీ వరకు కొనసాగనుంది. అర్హులైన అభ్యర్థులు ఈ గడువులోగా తమ దరఖాస్తులను సమర్పించవచ్చు.


-మిగతా 2 లో

**దరఖాస్తు ఇలా**

| | | |
|---|---|---|
| ప్రారంభం | : | సెప్టెంబర్ 26, 2025 |
| చివరి తేదీ | : | అక్టోబర్ 18, 2025 |
| లక్కీ డిప్ | : | అక్టోబర్ 23, 2025 |
| షాపుల వాలిడిటీ | : | డిసెంబర్ 01, 2025 నుంచి నవంబర్ 30, 2027 |

**లైసెన్సు ఫీజు ఇలా**

| జనాభా | దరఖాస్తు ఫీజు (రూపాయల్లో) |
|---|---|
| 5 వేల లోపు | 50 లక్షలు |
| 5 వేల నుంచి 50 వేలు | 55 లక్షలు |
| 50 వేల నుంచి లక్ష | 60 లక్షలు |
| 1 లక్ష నుంచి 5 లక్షలు | 65 లక్షలు |
| 5 లక్షల నుంచి 20 లక్షలు | 85 లక్షలు |
| 20 లక్షలకు పైగా | 1 కోటి 10 లక్షలు |




## గ్రూప్-1 విజేతలకు 27న నియామకపత్రాలు

- సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా అందచేత
- సీఎస్ రామకృష్ణారావు వెల్లడి

హైదరాబాద్,

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా ఎంపికైన గ్రూప్ -1 అభ్యర్థులకు ఈనెల 27న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిచే నియామక పత్రాలు అందించనున్నట్లు- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు వెల్లడించారు. శనివారం సాయంత్రం శిల్పకళా వేదికలో నిర్వహించనున్న కార్యక్రమం ఏర్పాట్లపై సంబంధిత ఉన్నత అధికారులతో సి.ఎస్. టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. గ్రూప్-1 ద్వారా ఎంపి-కై-న 563 మంది అభ్యర్థులకు అపాయింటెమంట్ ఆర్డర్లు అందిస్తారని సిఎస్ తెలిపారు. దాదాపు 18 శాఖలకు చెందిన అభ్యర్థులు ఉన్నారు. ఈ కార్యక్రమానికి గౌరవ రాష్ట్ర మంత్రులందరినీ కూడా ఆహ్వానిస్తున్నట్లు- సి.ఎస్ తెలిపారు. ఎంపికైన అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన కార్యక్రమం ే

-మిగతా 2 లో



## వందే భారత్ రైళ్లు వచ్చేస్తున్నాయ్..!

- అక్టోబర్ 15న దూసుకెళ్లనున్న లగ్జరీ రైలు..!

న్యూఢిల్లీ,

భారతీయ రైల్వేశాఖ ప్రతిష్టాత్మకంగా వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను ప్రవేశపెట్టింది. దేశవ్యాప్తంగా వివిధ మార్గాల్లో ఈ రైళ్లు దూసుకెళ్తున్నాయి. ప్రయాణికుల నుంచి సెమీ హైస్పీడ్ రైళ్లకు ఆదరణ లభిస్తున్నది. ఈ నేపథ్యంలో భారతీయ రైల్వేశాఖ సరికొత్తగా అంతర్జాతీయ సదుపాయాలతో వందే భారత్ స్లీపర్ వెర్షన్ రైళ్లను ప్రవేశపెట్టబోతున్నది. ఈ రైలు ట్రయల్ రన్‌ను సైతం వివిధ మార్గాల్లో విజయవంతంగా నిర్వహించింది. తాజాగా వందే భారత్ స్లీపర్ వెర్షన్‌పై కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ కీలక అప్‌డేట్ అందించారు. స్లీపర్ రైళ్ల కార్యకలాపాలు అక్టోబర్ 15 తర్వాత ప్రారంభమవుతాయని తెలిపారు. రెండు రేక్ డెలివరీల కోసం భారత రైల్వేలు నిరీక్షిస్తున్నాయని.. ఈ క్రమంలో ప్రారంభోత్సవంలో కాస్త ఆలస్యం జరుగుతోందన్నారు.

-మిగతా 2 లో



## కాంగ్రెస్ పాలనలో ప్రజలపై పన్నుల భారం

- కొన్ని రాజకీయ పార్టీలు దేశ ప్రజలను తప్పుదారి పట్టించడానికి ప్రయత్నిస్తున్నాయి
- కాంగ్రెస్ ప్రభుత్వాల హయాంలో పన్నుల ద్వారా భారీ దోపిడీ
- తన ప్రభుత్వం పన్నులను గణనీయంగా తగ్గించింది
- ప్రధాని నరేంద్ర మోదీ

హైదరాబాద్

జీఎస్టీ రేట్ల తగ్గింపు అంశంపై కాంగ్రెస్‌తో పాటు ప్రతిపక్ష పార్టీలు ప్రజలను తప్పుదారి పట్టించాయని ప్రధాని నరేంద్ర మోదీ విమర్శించారు. టూత్‌పేస్ట్ నుంచి ట్రాక్టర్ల వరకు ప్రతి వస్తువు ధరలపై పన్నుభారం తగ్గిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రభుత్వాల హయాంలో పన్ను దోపిడీ జరిగిందన్న ఆయన.. భారీ పన్నులతో ప్రజలపై భారం మోపారని మండిపడ్డారు. ఉత్తరప్రదేశ్ అంతర్జాతీయ వాణిజ్య ప్రదర్శన ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడురోజుల కిందట జీఎస్టీ సంస్కరణలు అమలులోకి వచ్చాయని, ఇది

-మిగతా 3 లో

## సచివాలయంలో ఘనంగా బతుకమ్మ

- వేడుకలకు హాజరైన మంత్రులు సీతక్క, సురేఖ

హైదరాబాద్, -

డా.బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు అద్దం పట్టే బతుకమ్మ ఉత్సవాలను గురువారం సాయంత్రం అత్యంత ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, రాష్ట్ర అటవీ, పర్యావరణం, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ముఖ్య అతిథిలుగా హాజరయ్యారు. తెలంగాణ సచివాలయ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ బతుకమ్మ ఉత్సవాలలో సచివాలయంలోని ఉన్నతాధికారుల నుండి అన్ని స్థాయిల్లోని మహిళా ఉద్యోగులు అత్యంత ఉత్సాహంతో పాల్గొన్నారు. తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మలతో మహిళా ఉద్యోగులు, వారి పిల్లలు, చిన్నారులు అంతా ఒక చోట చేరి ఆటపాటలతో సంబరాలు చేశారు. దాండియా, బతుకమ్మ ఆటపాటల మధ్య జరిగిన ఈ ఉత్సవాలలో సచివాలయ ఉన్నతాధికారులు

-మిగతా 2 లో





## అల్పపీడన ప్రభావంతో మళ్లీ వర్షాలు

- రాగల ఐదురోజులు భారీ నుంచి అతిభారీ వర్షాలు
- హైదరాబాద్ వాతావరణకేంద్రం హెచ్చరిక
- ములుగు జిల్లాలో ఎడతెరిపి లేకుండా వాన

2 లో

## దేశాభివృద్ధికి జాతీయ రహదారుల పాత్ర కీలకం

### రూ.30 వేల కోట్లతో రోడ్ల నిర్మాణానికి కేంద్రం ఆమోదం

- రాష్ట్రంలో రూ. 550 కోట్లతో నూతన రహదారుల నిర్మాణం
- రూ.860 కోట్లతో 422 కి.మి. రోడ్లను రాష్టానికి మంజూరు
- కేంద్రమంత్రి నితిన్ గడ్కరీతో రహదారులపై చర్చ
- మీడియా సమావేశంలో వెల్లడించిన కిషన్ రెడ్డి
- కాంగ్రెస్, బిఆర్ఎస్‌లకు బిజెపి ఫోబియా పట్టుకుందని విమర్శలు

న్యూఢిల్లీ,

దేశాభివృద్ధికి జాతీయ రహదారుల పాత్ర చాలా కీలకమని బిజెపి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. మారుమూల ప్రాంతాల్లో కూడా అభివృద్ధికి సరైన అడుగులు పడుతున్నాయని అన్నారు. ఈ సందర్భంగా ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ..వివిధ రాష్ట్రాలతో తెలంగాణకు జాతీయ రహదారులు అనుసంధానం అయ్యాయని, జాతీయ



రహదారుల నిర్వహణ వల్ల దేశవ్యాప్తంగా రోడ్డు ప్రమాదాలు తగ్గాయని తెలియజేశారు. కేంద్రమంత్రి నితిన్ గడ్కరీతో సమావేశమై తెలంగాణ రహదారులపై చర్చించానని, రాష్ట్రంలో రూ. 550 కోట్లతో నూతన

-మిగతా 2 లో

## తల్లిదండ్రులను పట్టించుకోని పిల్లలకు సుప్రీంకోర్టు హెచ్చరిక..!



- తల్లిదండ్రులకు పట్టించుకోకపోతే వెళ్ళగొట్టొచ్చు
- తల్లిదండ్రుల సంరక్షణ, పోషణ బాధ్యత వారి కుమారులు, కుమార్తెలదే

న్యూఢిల్లీ

చిన్నప్పుడు కంటికి రెప్పలా కాపాడి, తమ ఉజ్వల భవితకు బాటలు వేసిన తల్లిదండ్రుల విషయంలో కొందరు పిల్లలు కఠినంగా వ్యవహరిస్తున్నారు. తల్లిదండ్రుల వద్దు కానీ.. వాళ్లు సంపాదించిన ఆస్తి మాత్రం కావాలని పట్టుబడుతున్నారు. అలాంటి వాళ్లను తాజాగా సుప్రీంకోర్టు హెచ్చరించింది. తన కుమారుడు తమ సంరక్షణ బాధ్యతలు చూసుకోవడం లేదంటూ మహారాష్ట్రకు చెందిన 80 ఏళ్ల వృద్ధ జంట సుప్రీంకోర్టును ఆశ్రయించింది. 2023లో ఈ వృద్ధ జంట కుమారుడి నుంచి పోషణ ఖర్చులు అందేలా చూడాలని.. అలాగే తమ ఆస్తులు తమకు చెందేలా చూడాలని కోరుతూ ట్రెబ్యునల్‌ను ఆశ్రయించారు. నెలకు రూ.3000తో పాటు ఆ వృద్ధ జంట ఇంటిని ఖాళీ చేయాలని కుమారుడికి తీర్పునిచ్చింది.

-మిగతా 2 లో

## బీఆర్ఎస్‌కు నూకలు చెల్లాయి

- వాటాల తేడాలు రావడంతోనే కేసీఆర్ కుటుంబంలో కల్లోలం
- ఆ పార్టీని నమ్మే పరిస్థితుల్లో ప్రజలు లేరు : మహేశ్‌కుమార్‌గౌడ్

న్యూఢిల్లీ,

బీఆర్ఎస్ పార్టీకి రాష్ట్రంలో నూకలు చెల్లాయని, ఆ పార్టీని ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరని టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ విమర్శించారు. వచ్చే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక మెజార్టీతో గెలవడం తథ్యమని ఆశాభావం వ్యక్తంచేశారు. కోట్లాడి తెచ్చుకున్న తెలంగాణను వంతులవారీగా పంచుకున్నారని.. ఇప్పుడు వాటాల దగ్గర తేడా రావడంతో కొట్టుకుంటున్నారని ఎద్దేవా చేశారు.



-మిగతా 2 లో

## స్థానిక ఎన్నికలపై బీఆర్ఎస్ అప్రమత్తం

- నేతలను అలర్ట్ చేసిన వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- ముఖ్యనేతలతో కేటీఆర్, హరీష్ రావుల టెలి కాన్ఫరెన్స్

హైదరాబాద్,

స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడైనా జరిగే అవకాశం ఉందన్న సమాచారంతో బిఆర్ఎస్ అప్రమత్తం అయ్యింది. పార్టీ శ్రేణులను,కార్యకర్తలను అలర్ట్ చేసింది. ఎన్నికలకు పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ సూచించారు. పార్టీ నేతలతో కేటీఆర్, హరీశ్‌రావు టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. క్షేత్రస్థాయిలో సన్నాహక




-మిగతా 2 లో

## ఐరాసలో నాకు అవమానం జరిగింది..

(మొదటి తరువాయి)

స్పందించారు. ఐరాసలో జరిగిన వరుస సాంకేతిక ప్రమాదాలు ఉద్దేశపూర్వక విధ్వంసక చర్యలని పేర్కొన్నారు. ఈ మేరకు ఆయా ఘటనలపై సీక్రెట్ సర్వీస్ దర్యాప్తు చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు ట్రూత్‌లో ట్రంప్ పోస్టు పెట్టారు. ఐరాసలో తనకు అవమానం జరిగిందని పేర్కొన్నారు. ఒక్కసారి కాదు, రెండు సార్లు కాదు.. ఏకంగా మూడు సార్లు దురదృష్టకర ఘటనలు జరిగినట్లు చెప్పారు. ఐరాసలో ప్రసంగించేందుకు వెళ్తుంటే ఎస్కలేటర్ ఆగిపోయిందన్నారు. ఆ తర్వాత టెలిప్రాంప్టర్ పని చేయలేదని అసహనం వ్యక్తం చేశారు. దాదాపు 15 నిమిషాల తర్వాత అది పనిచేయడం ప్రారంభమైనట్లు చెప్పారు. ఈ మూడు ఘటనలు దురుద్దేశపూర్వకంగానే కనిపిస్తున్నాయన్నారు. ఆయా ఘటనలపై విచారణకు ఆదేశించినట్లు ట్రంప్ తెలిపారు. అయితే, అదే సమయంలో తన ప్రసంగానికి మాత్రం అద్భుతమైన రివ్యూలు వచ్చినట్లు ట్రంప్ వివరించారు.

## గ్రూప్-1 విజేతలకు 27న నియామకపత్రాలు

(మొదటి తరువాయి)

ంపటిలోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా ఈ కార్యక్రమానికి ఒక్కొక్క అభ్యర్థికి చెందిన ఇద్దరు కుటుంబ సభ్యులను అనుమతించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ నియామకాల్లో అత్యధికంగా, రెవిన్యూ, హోం, పంచాయతీరాజ్ శాఖలకు చెందిన వారే అధికంగా ఉన్నందున, రెవిన్యూ, హోం, జిఎడి కార్యదర్శులు ఈ కార్యక్రమ నిర్వహణలో సమన్వయంతో ఏర్పాట్లు- పూర్తి చేయాలని సి.ఎస్. ఆదేశించారు. నియామక పత్రాలు పొందే అభ్యర్థులు రాబోయే 30 సంవత్సరాలలో సర్వీస్ లో ఉంటారు కాబట్టి, వీరికి హార్థిక ఉత్తేజకరమైన వాతావరణంలో నియామక పత్రాలు అందచేయాలని, ప్రభుత్వ సర్వీస్ పట్ల వారికి ఉన్నత భావన కలిగేలా కార్యక్రమాన్ని నిర్వహించాలని అందుకు తగు ఏర్పాట్లు- చేయాలని సి.ఎస్ అధికారులను ఆదేశించారు. ఈ -టె-లి కాన్ఫరెన్స్ లో ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు సబ్యసాచి ఘోష్, వికాస్ రాజ్, హోం శాఖ
ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రవి గుప్తా, డీజీపీ జితేందర్, ముఖ్య కార్యదర్శులు బెనహర్ మహేష్ దత్ ఎక్కా, సందీప్ కుమార్ సుల్తానియా, కార్యదర్శులు లోకేష్ కుమార్, టీ-కే శ్రీదేవి, జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి.కర్ణన్, సమాచార పౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్ ప్రియాంక తదితర అధికారులు పాల్గొన్నారు.

## వందే భారత్ రైళ్లు వచ్చేస్తున్నాయ్..!

(మొదటి తరువాయి)

ఒకేసారి రెండు స్లీపర్ రైళ్లను ప్రారంభించాలని భావిస్తున్నామన్నారు. అవి రోజువారీ సేవల కోసం ఉద్దేశించినవని.. రెండు రేక్‌లు సిద్ధంగా ఉండాలన్నారు. రెండో రైలు అక్టోబర్ 15 నాటికి వచ్చే అవకాశం ఉందని తెలిపారు. అత్యాధునిక సదుపాయాలు, మెరుగైన భద్రత, ప్రయాణికులకు అనుకూలమైన సౌకర్యాలతో వందే భారత్ స్లీపర్ వెర్షన్‌ను రైల్వేశాఖ తీసుకువస్తున్నది. తొలి రైలు ఢిల్లీ-పాట్నా మధ్య రాకపోకలు సాగించనున్నది. ప్రస్తుతం రెండు ప్రాంతాల మధ్య ప్రయాణానికి 12నుంచి17 గంటల పడుతుందని.. స్లీపర్ వెర్షన్ అందుబాటులోకి వస్తే 11 గంటలకు తగ్గుతుందని భావిస్తున్నారు. ప్రోటోటైప్ వందే భారత్ స్లీపర్ రైలు 800 నుంచి 1200 కిలోమీటర్ల సుదూర ప్రాంతాలకు రాత్రిపూట ప్రయాణాల కోసం రైల్వేశాఖ తీర్చిదిద్దింది. ఇందులో 16 నుంచి 20 కోచ్‌లు ఉండనున్నాయి. ఫస్ట్ ఏసీ, సెకండ్ ఏసీ, థర్డ్ ఏసీతో పాటు రెండు జనరల్ ఫస్ట్ ఏసీ, సెకండ్, థర్డ్ కాకుండా, రెండు సీటింగ్ కం లగేజీ కోచ్‌లు సైతం ఉంటాయి. రైలులో దాదాపు 820 నుంచి 1200 మంది వరకు ప్రయాణం చేయొచ్చు. గంటకు 160 కిలోమీటర్ల వేగంతో దూసుకెళుంది. భద్రతతో పాటు, స్లీపర్ వెర్షన్‌లో యూఎస్‌బీ ఛార్జింగ్‌తో కూడిన ఇంటిగ్రేటెడ్ రీడింగ్ లైట్లు, పబ్లిక్ అనౌన్స్‌మెంట్, విజువల్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్స్, మాడ్యులర్ ప్యాంట్రీలు, దివ్యాంగ ప్రయాణికుల కోసం ప్రత్యేక బెర్తులు, టాయిలెట్స్ తదితర ప్రపంచస్థాయి సౌకర్యాలు ఉండనున్నాయి. మొదటి ఏసీ కోచ్‌లో వేడినీటితో కూడిన షవర్లు సైతం ఉంటాయి. సుదీర్ఘ ప్రయాణాల్లో ప్రయాణీకుల సౌకర్యాన్ని మెరుగుపరుచనున్నాయి. మధ్యతరగతి కోసం ఉద్దేశించిన రైలని.. ఛార్జీలు రాజధాని ఎక్స్‌ప్రెస్‌తో సమానంగా ఉంటాయని గతంలో కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. వందే భారత్ స్లీపర్ రైళ్లు సౌకర్యవంతమైన, సరసమైన ప్రయాణ అనుభవాన్ని అందించడమే రైల్వేశాఖ లక్ష్యంగా పెట్టుకుందని ఆయన వివరించారు. అయితే, వందే భారత్ స్లీపర్ రైలును దేశవ్యాప్తంగా వివిధ నగరాల మధ్య నడిపేందుకు రైల్వేలు ప్రయత్నాలు చేస్తున్నాయి. న్యూఢిల్లీ-సికింద్రాబాద్, న్యూఢిల్లీ-హౌరా, ఢిల్లీ-పుణే, ముంబయి-ఢిల్లీ నగరాలను కలుపుతూ రైలు నడుపనున్నట్లు వార్తలు వచ్చాయి. తాజాగా పట్నా-ఢిల్లీ మధ్య స్లీపర్ రైలును ప్రారంభించేందుకు కేంద్రం ఏర్పాట్లు చేసింది.

## సచివాలయంలో ఘనంగా బతుకమ్మ

(మొదటి తరువాయి)

ఉద్యోగుల సంఘం నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సచివాలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, మహిళా ఉద్యోగుల సంఘం అధ్యక్షురాలు రమాదేవి, సంఘం సభ్యులు శైలజ, మంగ, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

### తల్లిదండ్రులను పట్టించుకోని పిల్లలకు సుప్రీంకోర్టు హెచ్చరిక..!

(మొదటి తరువాయి)

కుమారుడు ముంబై హైకోర్టుకు వెళ్లాడు. హైకోర్టు కింది కోర్టు.. ఆ కుమారుడికి సపోర్టు చేస్తూ తీర్పు ఇచ్చింది. ఆ కొడుకు కూడా ఒక సీనియర్ సిటిజన్. అతడిని ఇంటి నుంచి వెళ్లగొట్టేలా ఆదేశాలు ఇవ్వలేమని స్పష్టం చేసింది. దీంతో ఆ వృద్ధ జంట సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఈకేసును విచారించిన కోర్టు జన్మనిచ్చిన తల్లిదండ్రుల సంరక్షణ, పోషణ బాధ్యత వారి కుమారులు, కుమార్తెలదేనని స్పష్టం చేసింది. ట్రైబ్యూనల్ కోర్టు తీర్పును సమర్థించింది.

## స్థానిక ఎన్నికలపై బీఆర్ఎస్ అప్రమత్తం

(మొదటి తరువాయి)

సమావేశాలు ఏర్పాటు చేయాలని నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌లను ఆదేశించారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సిద్ధంగా ఉండాలని నేతలకు దిశానిర్దేశం చేశారు. అందరితో మమేకమై ఉండే గెలుపు గుర్రాలకు పోటీకి అవకాశం కల్పించేలా చూడాలని సూచించారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత ఉందని.. ప్రజలు భారత రాష్ట్ర సమితి, కేసీఆర్ వైపు ఎదురు చూస్తున్నారన్నారు. హామీలు అమలు చేయకపోవడం, ప్రభుత్వ వైఫల్యాలు, స్థానిక సమస్యల్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. పల్లె ప్రగతి పేరిట గ్రామీణ ప్రాంతాల్లో భారత రాష్ట్ర సమితి హయాంలో చేసిన కార్యక్రమాలు, వాటి ఫలితాలు.. ఇప్పుడు పల్లెల్లో పరిస్థితిని కూడా ప్రజల దృష్టికి తీసుకెళ్లాలని వివరించారు. బతుకమ్మ పండుగకు కూడా రాష్ట్ర ప్రభుత్వం సరైన ఏర్పాట్లు- చేయలేదని, తెలంగాణ సంస్కృతి పట్ల కాంగ్రెస్ నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని కేటీఆర్ ఆరోపించారు. స్థానికంగా భారత రాష్ట్ర సమితి నేతల ద్వారా బతుకమ్మ కోసం ఏర్పాట్లు- చేసేలా చూడాలని సూచించారు. అదే సందర్భంలో ప్రజలతో నిత్యం సంబంధాలు నెరుపుతూ ముందుడాలని అన్నారు.

# నేటి నుంచి మద్యం టెండర్లు

(మొదటి తరువాయి)

**షెడ్యూల్, కాలపరిమితి:**
ప్రభుత్వం జారీ చేసిన షెడ్యూల్ ప్రకారం, దరఖాస్తుల స్వీకరణ పూర్తయిన అనంతరం, అక్టోబర్ 23వ తేదీన లాటరీ పద్ధతి ద్వారా ఈ దుకాణాలను కేటాయించనున్నారు. ఎక్సైజ్ శాఖ జారీ చేయబోయే ఈ కొత్త లైసెన్సుల కాలపరిమితి రెండేళ్లు. ఈ లైసెన్సులు 2025 డిసెంబర్ 1వ తేదీ నుంచి 2027 నవంబర్ 30వ తేదీ వరకు అమల్లో ఉంటాయి.

**దరఖాస్తు రుసుం, అనర్హతలు:**
కొత్త మద్యం దుకాణాల లైసెన్స్ కోసం దరఖాస్తు చేసుకునేందుకు ప్రభుత్వం రూ. 3 లక్షల దరఖాస్తు రుసుమును నిర్ణయించింది. ఇది తిరిగి చెల్లించబడని (నాన్-రిఫండబుల్) రుసుము. దరఖాస్తుదారుల అర్హతల విషయంలోనూ ప్రభుత్వం కఠినంగా ఉంది. ఎక్సైజ్ చట్టం 1968 ప్రకారం శిక్షకు గురైన వారు, లేదా ప్రభుత్వానికి బకాయిలు పడి, వాటిని సక్రమంగా చెల్లించని వారు ఈ దుకాణాలను పొందేందుకు అనర్హులుగా పరిగణించబడతారు. అటువంటి అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవద్దని అధికారులు స్పష్టం చేశారు.

**రిజర్వేషన్లు, కుల ధ్రువీకరణ పత్రం తప్పనిసరి:**
ఈసారి మద్యం దుకాణాల కేటాయింపుల్లో సామాజిక న్యాయాన్ని పాటిస్తూ ప్రభుత్వం రిజర్వేషన్లను కల్పించింది. గౌడ సామాజిక వర్గం వారికి మొత్తం దుకాణాల్లో 15 శాతం రిజర్వేషన్ కేటాయించగా, షెడ్యూల్డ్ కులాల (ఎస్సీ) వారికి 10 శాతం, షెడ్యూల్డ్ తెగల (ఎస్టీ) వారికి 5 శాతం రిజర్వేషన్లను కల్పించనున్నారు.
అయితే, రిజర్వేషన్ల కింద దరఖాస్తు చేసుకునే అభ్యర్థులకు అధికారులు ఒక ముఖ్యమైన నిబంధన విధించారు. రిజర్వేషన్ కేటగిరీల (గౌడ, ఎస్సీ, ఎస్టీ) కింద దరఖాస్తు చేసేవారు తప్పనిసరిగా తమ కుల ధ్రువీకరణ పత్రాన్ని దరఖాస్తుతో పాటు జతచేయాల్సి ఉంటుంది. కుల ధ్రువీకరణ పత్రం లేకుండా సమర్పించిన రిజర్వేషన్ దరఖాస్తులు పరిగణించబడవు. ఈ పత్రం తప్పనిసరి నిబంధన రిజర్వేషన్ల లబ్ధి సరైన వ్యక్తులకు అందేలా చూసేందుకు ఉద్దేశించినట్లు అధికారులు తెలిపారు. తెలంగాణ ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో జరగనున్న ఈ ప్రక్రియ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై ప్రభావం చూపనుండగా, లైసెన్స్ ఆశావహులు ఈ మార్గదర్శకాలను, షెడ్యూల్‌ను నిశితంగా గమనించి, గడువులోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

# దేశాభివృద్ధికి జాతీయ రహదారుల పాత్ర కీలకం

(మొదటి తరువాయి)

రహదారులకు నిర్మాణం చేపట్టాం అని పేర్కొన్నారు. రూ.860 కోట్లతో 422 కి.మి. రోడ్లను రాష్ట్రానికి మంజూరు చేశామని, రూ.30 వేల కోట్లకు పైగా నూతన జాతీయ రహదారుల నిర్మాణానికి కేంద్రం ఆమోదం తెలిపిందని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రజాప్రతినిధిగా.. తెలంగాణ రాష్ట్రానికి నిధులు, ప్రాజెక్టులు రావాలని, ప్రజలకు మేలు జరగాలని కోరుకునే వ్యక్తుల్లో ముందువరసలో నేనుంటాను.. మా మంత్రిత్వ శాఖలో.. తెలంగాణ ప్రాజెక్టులకోసం స్పెషల్ సెల్ ఏర్పాటు చేసుకుని.. అన్నిరకాల అభివృద్ధి పనులను మానిటర్ చేస్తున్నాను.. మా పార్టీ తెలంగాణ అభివృద్ధికి చిత్త శుద్ధితో పనిచేస్తుంది.. రీజనల్ రింగ్ రోడ్డు, హైదరాబాద్ మెట్రో విషయంలో.. అందరికంటే ముందే మేం ప్రొయాక్టివ్ గా వ్యవహరించామని తెలిపారు. ట్రిపుల్ ఆర్ కు ముందుగానే కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదనలు పంపింది.. మెట్రో విషయంలో.. రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన చేయాలి.. ఆర్థిక సంస్థలు రుణాలు ఇస్తున్నప్పుడు.. చాలా విషయాలపై స్పష్టత కావాలని అడుగుతారు.. మెట్రో విషయంలో కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రిని కలిసినపుడు.. వారు చాలా స్పష్టంగా చెప్పారు.. ఇప్పుడు మెట్రో రైల్ నిర్వహిస్తున్న ఎల్ అండ్ టి కొత్తగా నిర్మాణం చేపట్టనున్న కంపెనీ మధ్య ఏమైనా ఒప్పందం జరిగిందా అని ప్రశ్నించారు.. హైదరాబాద్ మెట్రో ఇప్పటికే నష్టాల్లో నడుస్తోంది.. ఇది రాష్ట్ర ప్రభుత్వంలోని అంశం. అది రాష్ట్ర ప్రభుత్వ వ్యవహారం. దీన్ని వారే తేల్చుకోవాలి.. మెట్రో అంశానికి అన్నిరకాలుగా మా సహకారం ఉంటుందని కిషన్ రెడ్డి తెలిపారు. కాళేశ్వరం పై సీబీఐ ప్రతిపాదనలు అందాయని పరిశీలనలో ఉందని తెలిపారు. బీఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలకు బీజేపీ ఫోబియా పట్టుకుంది... రెండు పార్టీలు అర్థం పర్థం లేకుండా, ఆధారాల్లేకుండా.. మాట్లాడుతున్నారు. మీరు మాకు నీతులు చెప్పాల్సిన అవసరం లేదు. తెలంగాణలో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా.. మేం ఇండిపెండెంట్ గా ముందుకెళ్తాం.. ఈ రెండు పార్టీలకు ప్రత్యామ్నాయంగా.. బీజేపీని అధికారంలోకి తీసుకొచ్చే దిశగా పనిచేస్తున్నాం.. బీసీ రిజర్వేషన్ పెరగాలని అసెంబ్లీలో మద్దతిచ్చాం.. ఇది కేంద్ర ప్రభుత్వం పరిధిలోని అంశం కాదు. కాంగ్రెస్ పార్టీ తమ మేనిఫెస్టోలో పేర్కొన్నట్లుగా.. 42శాతం బిసి రిజర్వేషన్లు అమలు చేయాలన్నారు. ఇదే సందర్భంలో సీఎం రేవంత్ రెడ్డిపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. బీజేపీపై ప్రతి ఒక్కరూ ఆరోపణలు చేసే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్, బి ఆర్ ఎస్ పార్టీల నేతలు విచిత్రమైన మానసిక వ్యాధితో బాధపడుతున్నారని అన్నారు. వాళ్లకు బిజెపి ఫోబియా పట్టుకుందన్నారు. చిల్లర మాటలు, అవగాహన లేకుండా, ఆధారాలు లేకుండా మాట్లాడుతున్నారని తెలిపారు. బిజెపికి తెలంగాణలో ఎవరితో కలవాల్సిన అవసరం లేదన్నారు. కెసిఆర్, కేటీఆర్, బిఆర్ఎస్, కాంగ్రెస్‌లతో బిజెపి ఎప్పుడు కలవదని స్పష్టం చేశారు. కలిసి కాపురాలు చేసింది మీరు.. ఎన్నికల్లో పొత్తులు పెట్టుకుంది మీరు.. మంత్రి పదవులు పంచుకుంది మీరు.. బిజెపికి ఎటువంటి అవసరం లేదని ఫైర్ అయ్యారు. తెలంగాణలో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా స్వతంత్రంగా పోటీ- చేస్తాం.. టిఆర్ఎస్, కాంగ్రెస్లకు ప్రత్యామ్నాయంగా అధికారంలోకి వచ్చేందుకే మా ప్రయత్నం చేస్తామని కిషన్ రెడ్డి తెలిపారు.
ముఖ్యమంత్రి వ్యవహారశైలి సమంజసంగా లేదు. జెన్ జీ విషయంలో కేటీఆర్ వ్యాఖ్యలు దేశద్రోహ వ్యాఖ్యలు.. నేపాల్ లో జరిగినట్లుగా.. పీఎం ఇంటిపైనా, మంత్రుల ఇంటిపైనా.. న్యాయస్థానాలపైనా దాడులు జరిగినట్లుగా.. ఇక్కడ జరగాలని కేటీఆర్ భావిస్తున్నారా? బాబా సాహెబ్ అంబేడ్కర్ రాసిన రాజ్యాంగం ఇక్కడ అమలవుతోంది..

# కాంగ్రెస్ పాలనలో ప్రజలపై పన్నుల భారం

(మొదటి తరువాయి)

నిర్మాణాత్మక మార్పుగా పేర్కొన్నారు. ఇవి భారతదేశ వృద్ధి కథకు కొత్త ఉత్సాహాన్ని ఇస్తాయని తెలిపారు. ఈ సంస్కరణలు జీఎస్టీ నమోదును సులభతరం చేస్తాయని.. పన్ను వివాదాలను తగ్గిస్తాయన్నారు. ఎంఎస్ఎంఈలకు రిటర్న్లను వేగవంతం చేస్తాయని.. ప్రతి రంగానికి ప్రయోజనం చేకూరుస్తాయన్నారు. కొన్ని రాజకీయ పార్టీలు దేశ ప్రజలను తప్పుదారి పట్టించడానికి ప్రయత్నిస్తాయన్నారు. 2014కి ముందు అధికారంలో ఉన్న కాంగ్రెస్, మిత్రపక్షాలు తమ ప్రభుత్వ వైఫల్యాలను దాచడానికి ప్రజలకు అబద్ధాలు చెబుతున్నాయని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వాల హయాంలో పన్నుల ద్వారా భారీ దోపిడీ జరిగిందని.. దోచుకున్న డబ్బును మరింత దోచుకున్నారని.. దేశంలోని సామాన్య పౌరుడు పన్ను భారంతో ఇబ్బందిపడ్డాడని ప్రధాని పేర్కొన్నారు. తన ప్రభుత్వం పన్నులను గణనీయంగా తగ్గించిందని, ద్రవ్యోల్బణాన్ని అరికట్టిందని, ప్రజల ఆదాయంతో పాటు పొదుపును పెంచిందన్నారు. రూ.12లక్షల వరకు ఆదాయాన్ని పన్ను నుంచి మినహాయించడం ద్వారా కొత్త జీఎస్టీ సంస్కరణలను అమలు చేయడం ద్వారా పౌరులు ఈ ఏడాది రూ.2.5లక్షల కోట్లు ఆదా చేస్తారన్నారు. దేశం జీఎస్టీతో పొదు పండుగ జరుపుకుంటోందన్నారు. 2014కి ముందు అధిక పన్ను భారం వ్యాపార ఖర్చరులు, గృహ బడ్జెట్‌ను నిర్వహించడం కష్టతరం చేసిందని.. 2014కి ముందు రూ.1000 రేటు ఉన్న చొక్కాపై రూ.170 పన్ను విధించారన్నారు. 2017లో జీఎస్టీ అమలులోకి వచ్చాకి ఈ పన్ను రూ.50కి తగ్గిందన్నారు. సెప్టెంబర్ 22న అమలులోకి వచ్చిన సంస్కరణలతో అదే రూ.1000 విలువైన షర్ట్‌పై జీఎస్టీ రూ.35 మాత్రమే చెల్లించాల్సి ఉంటుందన్నారు. 2014లో టూత్‌పేస్ట్, షాంపూ, హెయిర్ ఆయిల్, షేవింగ్ క్రీమ్ వంటి ముఖ్యమైన వస్తువులపై రూ.100 ఖర్చు చేస్తే రూ.31 పన్ను విధించారని, బిల్లు రూ.131 పెరిగిందని ఆరోపించారు. 2017లో జీఎస్టీ అమలులోకి వచ్చిన తర్వాత రూ.100 విలువైన వస్తువు ధర రూ.118కి తగ్గిందని, అంటే రూ.13 ఆదా అవుతుందని.. ఇటీవలి జీఎస్టీ సంస్కరణల తర్వాత ఈ ఖర్చు రూ.105కి తగ్గిందని, ఫలితంగా 2014 ముందు రేట్లతో పోలిస్తే ప్రజలకు మొత్తం రూ.26 ఆదా అవుతుందన్నారు. 2014లో నిత్యావసరాల కోసం ఏడాదికి రూ.లక్ష ఖర్చు చేసే కుటుంబం రూ.20వేల నుంచి రూ.25వేల వరకు పన్నులు చెల్లించాల్సి ఉంటుందని.. జీఎస్టీ సంస్కరణల తర్వాత రూ.5వేల నుంచి రూ.6వేలు మాత్రమే చెల్లిస్తుందన్నారు. 2014కి ముందు ట్రాక్టర్ కొనుగోలు చేసేందుకు రూ.70వేల కంటే ఎక్కువగా పన్ను చెల్లించేదని.. ఇప్పుడు అదే ట్రాక్టర్‌పై రూ.30వేల మాత్రమే ఖర్చు అవుతుందని.. రూ.40వేల కంటే ఎక్కువగానే ఆదా అవుతుందని ప్రధాని పేర్కొన్నారు. కాంగ్రెస్ పాలన నాటి రోజుల పోలిస్తే ప్రస్తుతం స్కూటర్ల ధరలు రూ.8వేల నుంచి రూ.9వేలు తగ్గుతాయన్నారు. సంస్కరణల పేద, మధ్య తరగతుల వారందరికీ జీఎస్టీ సంస్కరణలతో ప్రయోజనం చేకూరుస్తాయని ప్రధాని వివరించారు.

## అల్పపీడన ప్రభావంతో మళ్లీ వర్షాలు

**రాగల ఐదురోజులు భారీ నుంచి అతిభారీ వర్షాలు**

**హైదరాబాద్ వాతావరణకేంద్రం హెచ్చరిక**

**ములుగు జిల్లాలో ఎడతెరిపి లేకుండా వాన**

హైదరాబాద్,
తెలంగాణలో రాగల ఐదురోజులు భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈశాన్య బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కొనసాగుతుందని.. దానికి అనుబంధంగా ఉపరితల ఆవర్తనం సగటున సముద్రమట్టానికి 5.8 కిలోమీటర్ల వరకు విస్తరించిందని ఉందని పేర్కొంది. రాగల 24గంటల్లో పశ్చిమ-వాయువ్య దిశగా వాయువ్య బంగాళాఖాతం వైపు కదిలే అవకాశం ఉందని తెలిపింది. తూర్పు-మధ్య దానికి ఆనుకొని ఉన్న ఉత్తర బంగాళాఖాతం మీదుగా మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని తెలిపింది. 26వ తేదీ వరకు పశ్చిమ-మధ్య బంగాళాఖాతం, దక్షిణ ఒడిశా-ఉత్తరాంధ్ర తీర ప్రాంతాల్లో వాయుగుండంగా బలపడే అవకాశం ఉందని పేర్కొంది. 27వ తేదీ నాటికి తీరం దాటే అవకాశం ఉందని తెలిపింది. ఏపీ, తెలంగాణ మీదుగా సముద్రమట్టానికి ఉపరితల ఆవర్తనం కొనసాగుతుందని పేర్కొంది. గురువారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ జిల్లాల్లో అక్కడక్కడ భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది.

## బీఆర్ఎస్‌కు నూకలు చెల్లాయి

(మొదటి తరువాయి)

జూబ్లీహిల్స్‌లో ఒక్క సామాజికవర్గానికే కాకుండా అందరికీ సంక్షేమం, అభివృద్ధి అమలు చేస్తున్నామని తెలిపారు. జూబ్లీహిల్స్ ఎన్నికపై సర్వేలు చేస్తున్నామని.. సర్వేలో ఎవరూ ముందుంటే వారికే సీటు ఇస్తామని క్లారిటీ ఇచ్చారు. జూబ్లీహిల్స్ ఎన్నికలో గెలిచే వారికి సీటు ఇస్తామని స్పష్టం చేశారు. ఏడాది కాంగ్రెస్ పాలనలో తెలంగాణ రాష్ట్రాన్ని ఎంతగానో అభివృద్ధి చేశామని చెప్పుకొచ్చారు. గురువారం ఢిల్లీలో మీడియాతో చిట్‌చాట్ చేశారు మహేష్ కుమార్ గౌడ్. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో చాలామంది రేసులో ఉన్నారని చెప్పుకొచ్చారు. సీఎన్ రెడ్డి, బాబా ఫసియుద్దీన్, నవీన్ యాదవ్ , బొంతు రామ్మోహన్‌లతో సహ పలువురు జూబ్లీహిల్స్ టికెట్ అడుగుతున్నారని గుర్తుచేశారు. స్థానికులకు జూబ్లీహిల్స్ టికెట్ ఇవ్వాలనే డిమాండ్ ఉందని తెలిపారు. మంత్రుల కమిటీ, సర్వే ఫలితాల ఆధారంగా నిర్ణయాలు ఉంటాయని పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ కూడా కాంగ్రెస్ ఖాతాలోకే వస్తోందని చెప్పుకొచ్చారు. గతంలో కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిచిందని గుర్తుచేశారు. గాంధీ భవన్‌లో మంత్రుల ముఖాముఖి కార్యక్రమం చాలా బాగా జరుగుతోందని చెప్పుకొచ్చారు. గురువారం మధ్యాహ్నం మూడు గంటలకు ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ అధ్యక్షతన తెలంగాణ డీసీసీల అంశంపై సమావేశం నిర్వహిస్తామని వెల్లడించారు. రాహుల్ గాంధీ అధ్యక్షతన జరిగే ఈ సమావేశానికి ఏఐసీసీ కొత్తగా ఎంపిక చేసిన 22 మంది అబ్జర్వర్లు హాజరవుతారని తెలిపారు. అక్టోబర్ 4వ తేదీన 22 మంది అబ్జర్వర్లు తెలంగాణలో పర్యటిస్తారని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

# హైదరాబాద్ అభివృద్ధికి హెచ్.ఎం.డి.ఎ మాస్టర్ ప్లాన్ రూపొందించాలి

**-రాష్ట్ర ప్రభుత్వానికి ఎఫ్.బీ.హెచ్ చైర్మన్ మణికొండ వేదకుమార్ విజ్ఞప్తి**

**-ఎఫ్.బీ.హెచ్ ఆధ్వర్యంలో చారిత్రక చింత చెట్టు కింద స్మారక సమావేశం**






**హైదరాబాద్, సెప్టెంబర్ 25 (అక్షర వేదం) :** మెట్రో పాలిటన్ పట్టణ ప్రణాళికలో పునరావృతమయ్యే సవాళ్లను పరిష్కరించడానికి హెచ్.ఎం.డి.ఎ ఒక సమగ్ర మాస్టర్ ప్లాన్‌ను సిద్ధం చేయాలని తెలంగాణ ప్రభుత్వాన్ని ఫోరం ఫర్ ఎ బెటర్ హైదరాబాద్(ఎఫ్.బీ.హెచ్) చైర్మన్ వేదకుమార్ మణికొండ కోరారు. నగరానికి సమగ్ర డ్రైనేజీ మాస్టర్ ప్లాన్ యొక్క అత్యవసర అవసరాన్ని నొక్కి చెప్పారు. గురువారం మేరకు సెంటర్ ఫర్ డెక్కన్ స్టడీస్(సీడీఎస్), అనేక పౌర సమాజ సంస్థల సహకారంతో ఎఫ్.బీ.హెచ్, అఫ్జల్‌గంజ్‌లోని ఉస్మానియా జనరల్ హాస్పిటల్‌లోని చారిత్రాత్మక చింతపండు చెట్టు కింద వార్షిక స్మారక, సంఘీభావ సమావేశాన్ని ఎఫ్.బీ.హెచ్ చైర్మన్ వేదకుమార్ మణికొండ ఈ సమావేశానికి అధ్యక్షతన నిర్వహించారు. పండిట్ పరాశర్ ముసి వరదలకు అంకితమైన ఆత్మీయ లావణిని అందించడంతో కార్యక్రమం ప్రారంభమైంది. ఎఫ్.బీ.హెచ్ వైస్ చైర్మన్ ఎం.హెచ్.రావు సభకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వేదకుమార్ మాట్లాడుతూ 1908 సెప్టెంబర్‌లో వినాశకరమైన ముసి నది వరదల సమయంలో దాదాపు 150 మంది ప్రాణాలను కాపాడిన ఈ చెట్టు, మానవాళికి దాని శాశ్వత సేవకు జ్ఞాపకంగా నిలిచిందని అన్నారు. 2008లో ప్రారంభమైన స్మారక సమావేశాన్ని, అప్పటి నుండి దాని నిరంతర ఆచారాన్ని గుర్తు చేసుకున్నారు. రెండు దశాబ్దాలకు పైగా మూసీ నదిని అధ్యయనం చేయడంలో ఎఫ్.బీ.హెచ్ చేసిన ప్రయత్నాలను గుర్తు చేసుకున్నారు. అనంతరం ప్రభుత్వ విభాగాలకు సిఫార్సులను సమర్పించారు. ప్రముఖ కవి సంగమిత్ర, చిత్ర నిర్మాత అఫ్సాన్, గేయ రచయిత అంబటి వెంకన్న, వర్గీస్, మానవ హక్కుల కార్యకర్త జీవన్ కుమార్, చీఫ్ రెసిడెంట్ మెడికల్ ఆఫీసర్ డా.జయకృష్ణ, భూగర్భ జల నిపుణుడు సుభాష్ రెడ్డి, అనిల్(ఓఐఎస్ సీఏ), ప్రొ.అన్వర్ ఖాన్, ఓయూ ప్రొఫెసర్ జయశ్రీ, ఎఫ్.బీ.హెచ్ సెక్రటరీ జనరల్ శోభా సింగ్, సమన్వయకర్త కట్టా ప్రభాకర్ లు తమ ప్రసంగంలో ఎఫ్.బీ.హెచ్ కృషిని కొనియాడుతూ వెదుకుమార్ ను ప్రశంసించారు. ఈఎస్ఐసి డైరెక్టర్ డా.జి.రామేశ్వర్ రావు, బి.నారాయణ, రిటైర్డ్ డిప్యూటీ డైరెక్టర్, హెరిటేజ్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ తెలంగాణ నర్సారెడ్డి(ట్రస్మా), ఆకుల రవీందర్, శంకర్(జై భీమ్), రాంరాజ్, ఇలియాస్, శ్రీహరి సయ్యద్ ఖలీద్, శ్రీలత, సయ్యద్ ఖైజర్ భాషాతో పాటు ఛత్రి, ఎంఎస్ఐ, ఏపీఎస్ఏ నుండి ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని తమ సంఘీభావాన్ని తెలియజేశారు.

# మైన్ యాక్సిడెంట్లో చనిపోయిన ఉద్యోగుల డిపెండెంట్లకు గ్రేడ్ 3 క్లర్కులు



**అక్షర వేదం:సెప్టెంబర్ 25,రామగిరి.** సింగరేణిలో మైండ్ యాక్సిడెంట్లో చనిపోయిన ఉద్యోగుల డిపెండెంట్ లకు 2009 అగ్రిమెంట్ ప్రకారం ఆనాడు గుర్తింపు సంఘం గా ఉన్న ఏఐటియుసి ఒప్పందం మేరకు సంస్థలో ఉన్న టెక్నికల్ అర్హత కలిగిన డిపెండెంట్ లకు మాత్రమే సూటబుల్ ఎంప్లాయిమెంట్ అనగా సూపర్వైజర్స్ గా టెక్నీషియన్స్ గా అవకాశం కల్పించబడింది. కానీ నాన్ టెక్నికల్ డిగ్రీ కలిగి ఏదేని ఉద్యోగి ప్రమాదంలో చనిపోతే వారి డిపెండెంట్ లకి అండర్ గ్రౌండ్ జనరల్ అసిస్టెంట్ ఉద్యోగాలు ఇస్తున్నారు.ఈ మధ్యకాలంలో ఇలాంటి ప్రమాదాలు జరిగి చాలామంది ఉద్యోగులు చనిపోయారు.వారి పిల్లలకు సూటబుల్ ఉద్యోగాన్ని యాజమాన్యం కల్పించలేదు. అందువల్ల గుర్తింపు సంఘంగా ఎన్నికైన తర్వాత ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని స్ట్రక్చరల్ కమిటీలో ఈ డిమాండ్ ని చేర్చి యాజమాన్యంతో అగ్రిమెంట్ చేయించడం జరిగింది.ఇది చట్టబద్ధంగా ఉండాలని పారిశ్రామిక వివాదాల చట్టం 12 (3) ప్రకారం ట్రైపార్టైంట్ అగ్రిమెంటు తేదీ.25.09.25 న హైదరాబాదులో డిప్యూటీ సిఎల్సి సమక్షంలో యాజమాన్యం,గుర్తింపు సంఘం నాయకుల మధ్యన అధికారిక వ్రాతపూర్వక ఒప్పందం జరిగింది.అలాగే ఏదైనా ఉద్యోగి ఈ మధ్యకాలంలో మైన్ యాక్సిడెంట్కు గురి అయి చనిపోయి వారి వారసులకు జనరల్ అసిస్టెంట్ ఉద్యోగాలు ఇచ్చినట్లయితే వారందరూ కూడా ఈ ఒప్పందం ప్రకారం సూటబుల్ ఎంప్లాయ్మెంట్ నాన్ టెక్నికల్ వారందరికీ గ్రేడ్ 3 క్లర్క్ (మినిస్ట్రియల్ స్టాఫ్) ఉద్యోగము కల్పించబడుతుంది.అందువల్ల అర్హులు ఎవరైనా ఉన్నాచో సర్కులర్ ప్రకారము దరఖాస్తు చేసుకోవాలి అనిఅన్నారు.సింగరేణి ఉద్యోగుల దృష్టిలో ఉన్న ప్రతి డిమాండ్ ను ఇప్పటికే స్ట్రక్చరల్ కమిటీలలో పెట్టి యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లి చర్చించి అన్ని డిమాండ్లను పరిష్కరించుటకు గుర్తింపు సంఘం కృషి చేస్తుంది.ఇప్పటికే కొన్ని ఒప్పందాలను అమలు చేస్తూ సర్కులర్లను యాజమాన్యం జారీ చేసింది.ఇంకా కొన్ని సర్కులర్లు రావాల్సి ఉన్నవి,కొన్ని డిమాండ్లు కమిటీలు వేసి కమిటీ రిపోర్ట్ ప్రకారం అమలు చేయుటకు యాజమాన్యం సిద్ధంగా ఉంది.దీనిని గని కార్మికులు దృష్టిలో ఉంచుకొని గుర్తింపు సంఘంపై విశ్వాసముంచాలని కోరారు.ఈ సమావేశంలో ఏఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, అడిషనల్ జనరల్ సెక్రెటరీ మిరాల రంగయ్య,డిప్యూటీ జనరల్ సెక్రెటరీ వైవి రావు,మడ్డి ఎల్లయ్య,వీరభద్రయ్య,ముఖ్య సమ్మయ్య పాల్గొన్నారు.

# జాతీయ స్థాయిలో విద్యార్థులకు వ్యాస రచన పోటీలు -2025



**అక్షర వేదం/కోరుట్ల సెప్టెంబర్ 25:** మై భారత్ పోర్టల్ లో కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ ఆఫ్ ఇండి యా ( సి ఏ జి) సూచనల మేరకు "ఆడిట్ డే" సందర్భంగా విద్యార్థుల కు జాతీయస్థాయిలో నాలుగవ వ్యాస రచన పోటీలను నిర్వహిస్తు న్నట్లు జగిత్యాల జిల్లా మెట్ పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే.వేంకయ్య గురువారం రో జున విలేకరులకు పంపిన ఒక ప్రక టనలో తెలిపారు. ఈ పోటీలు ఇం గ్లీష్, హిందీ భాషలలో నిర్వహిస్తార ని, విజేతలకు మొదటి బహుమతి కింద రూ.50 వేలు,రెండవ బహు మతి కింద రూ.40 వేలు రూపాయ లు,మూడవ బహుమతి కింద 30 వేల రూపాయలను ఆ శాఖ పంపి ణీ చేస్తుందని ఆయన వివరించా రు. కళాశాల విద్యా కమీషనర్ (సీ సీ ఈ) శ్రీమతి శ్రీ దేవసేన జారీ చేసి న ఉత్తర్వుల మేరకు "మై భారత్ పోర్టల్" లో 1500 పదాలకు మించి వ్యాసం ఉండ కూడదని,ఈ పోటీ లలో విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే.వేం కయ్య పంపిన ప్రకటనలో పిలు పునిచ్చారు.

# డాక్టర్ కోమటిరెడ్డి గోపాల్ రెడ్డికి గ్లోబల్ గీన్ మెంటర్ అవార్డు-25



**హైదరాబాద్, సెప్టెంబర్ 25 (అక్షర వేదం) :** 80వ ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ సందర్భంగా 9వ ఎన్.వై.సీ గ్రీన్ స్కూల్ కాన్ఫరెన్స్-2025ను యూఎస్ఏ న్యూయార్క్ నగరం నడిబొడ్డున జరిగిన కార్యక్రమంలో గ్లోబల్ గీన్ మెంటర్ అవార్డు-25ను ప్రముఖ విద్యావేత్త, పర్యావరణవేత్త, మోటీవేటర్, రచయిత, పర్యావరణ పరిరక్షణ, అభివృద్ధి మండలి జాతీయ సలహాదారు, తెలంగాణ రాష్ట్ర గ్రీన్ అంబాసిడర్, లోటస్ లాప్ పబ్లిక్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ డాక్టర్ లయన్ కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి ప్రొఫెసర్ పాట్రిక్ పాల్ వాల్ష్(ఎస్.ఎన్.డీ.సీ) సత్య ఎస్.త్రిపాఠి, కొలంబియా విశ్వవిద్యాలయం రాధిక చేతుల మీదుగా అందుకున్నట్లు గ్రీన్ మెంటర్ వ్యవస్థాపకుడు వీరేందర్ రావత్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 'వాతావరణ-స్పృహతో కూడిన విద్యకు స్వరం సెట్ చేయడం' అనే శీర్షికతో క్లైమేట్ వీక్ ఎన్.వై.సీ యొక్క అధికారిక కార్యక్రమం అయిన ఈ ప్రపంచ సమావేశం యూ.ఎన్.జీ.ఏతో సమాంతరంగా జరిగిందన్నారు. ఈ సమావేశం మంత్రులు, విశ్వవిద్యాలయ అధ్యక్షులు, యూఎన్ అధికారులు, యువ నాయకులు, వాతావరణ ఆవిష్కర్తలతో సహా 300 మందికి పైగా ఉన్నత స్థాయి పాల్గొనేవారిని ఒకచోట చేర్చిందన్నారు. రెండు రోజుల పాటు, 20 కంటే ఎక్కువ సెషన్‌లు, కార్యక్రమాలతో, కిండర్ గార్టెన్ నుండి విశ్వవిద్యాలయాల వరకు విద్య యొక్క అన్ని స్థాయిలలో స్థిరత్వం యొక్క ఏకీకరణను ఈ సమావేశం నొక్కి చెప్పిందన్నారు. తదుపరి తరం అభ్యాసకులు వాతావరణ స్పృహ మార్పు తయారీదారులుగా మారడానికి సాధికారత కల్పించిందన్నారు.

# నూతన గౌడ సంఘం కమిటీ ఏర్పాటు



**అక్షర వేదం: సెప్టెంబర్ 25,రామగిరి.** రామగిరి మండలం రత్నాపూర్ గ్రామ నూతన గౌడ సంఘం కమిటీ ఎన్నిక జరిగింది.గురువారం గ్రామంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో గౌడ సంఘం సభ్యులు సమావేశం అయ్యారు. నూతన అధ్యక్షునిగా నగునూరు శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా ముక్కెర సత్తయ్య, కోశాధికారిగా కెక్కర్ల మోహన్, కార్యదర్శిగా ముక్కెర కొమురయ్య ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా ముక్కెర శంకర్,కెక్కర్ల నగేష్, కెక్కర్ల సతీష్,ముక్కెర సతీష్,పబ్బా మొగిలి, దాసరి రవి ఎన్నికైనారు.గౌడ సంఘం అభివృద్ధి కొరకు కృషి చేస్తామని నూతనంగా ఎన్నికైన నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కెక్కర్ల రాములు,ముక్కెర ఓదెలు,జంగేటి కుమార్,కెక్కర్ల రమేష్,కెక్కర్ల చిన్న సమ్మయ్య,మోత్కూరి శ్రీనివాస్,జంగేటి సత్తయ్య, ముక్కెర కిష్టస్వామి,కెక్కర్ల సారయ్య,ముక్కెర చిన్న,తాండ్ర లక్ష్మీ రాజాం,వడ్లకొండ తిరుపతి, ముక్కెర హరీష్ పాల్గొన్నారు.

# జేఎన్టీయూ కళాశాలలో స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ జాతీయ స్థాయి పోటీలు

**విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకు**





**అక్షర వేదం:సెప్టెంబర్ 25,రామగిరి.** స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ వంటి జాతీయ స్థాయి పోటీలు విద్యర్థుల్లో సృజనాత్మకతను పెంచడమే కాకుండా వినూత్న ఆలోచనలకు వేదిక అవుతాయని మంథని జెఎన్టియు ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్స్ పాల్ బి.విష్ణువర్ధన్ అన్నారు. కళాశాల ఆవరణలో గురువారం నిర్వహించిన అంతర్గత హ్యాకథాన్ ను ప్రిన్సిపాల్ ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ సెంట్రల్ మినిస్ట్రీ ఆఫ్ ఎడ్యుకేషన్,కేంద్ర ప్రభుత్వ ఇన్నోవేషన్ సెల్ ఆధ్వర్యంలో విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకు స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ నిర్వహిస్తున్నారని,అందులో భాగంగా మంథని జెఎన్టియు ఇంజనీరింగ్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు అంతర్గతంగా హ్యాకథాన్ పోటీలు నిర్వహించి ఉత్తమంగా ఎంపికైన విద్యార్థులను రాష్ట్ర స్థాయి హ్యాకథాన్ కు పంపిస్తామన్నారు.వైస్ ప్రిన్స్ పాల్ ఎం.ఉదయ్ కుమార్ మాట్లాడుతూ హ్యాకథాన్ లో విద్యార్థులు పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలను సంపాదించాలన్నారు. భవిష్యత్తులో మంచి కేరీర్ కు హ్యాకథాన్లు దోహదపడుతాయన్నారు.హ్యాకథాన్లో 21 టీం లు పాల్గొని తమ కొత్త నవకల్పనలపై ప్రజెంటేషన్ ఇచ్చారు.కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఎం ఉదయ్ కుమార్,కోఆర్డినేటర్ ఆజ్మీర నరహరి, ఆర్గనైజర్లు ఎన్.వంశీకృష్ణ, జి.సాయిదీక్షిత్, ఎస్ శివకృష్ణ,జి.శ్రీధర్,స్టూడెంట్ కోఆర్డినేటర్లు దేవేంద్రచారి,జి.రాజు,బి.సంజన పాల్గోన్నారు.

# మంథని జెఎన్టియు కళాశాలలో ఘనంగా బతుకమ్మ వేడుకలు




**అక్షర వేదం:సెప్టెంబర్ 25,రామగిరి.** మంథని జెఎన్టియు ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి.కళాశాల ఆవరణలో నిర్వహించిన వేడుకల్లో వర్షాన్ని సైతం లెక్క చేయకుండా విద్యార్థినులతో పాటు ఉద్యోగులు పెద్ద సంఖ్యలో హాజరై పాటలు పాడుతూ,నృత్యాలు చేస్తూ బతుకమ్మ ఆడి కనువిందు చేశారు.వేడుకల్లో పాల్గోన్న ప్రిన్స్ పాల్ బి.విష్ణువర్ధన్,వైస్ ప్రిన్స్ పాల్ ఎం.ఉదయ్ కుమార్లు కొద్ది సేపు బతుకమ్మ ఆడి విద్యార్థినులను ప్రోత్సహించారు.కార్యక్రమంలో అన్ని బ్రాంచ్లకు చెందిన ఉద్యోగులు,విద్యార్థినులు, హౌస్కిపింగ్ ఉద్యోగులు పాల్గోన్నారు.

# బిఎంఎస్,ఆర్జీ త్రీ ఏ ఎల్ పి మైన్ ఫిట్ కమిటీ నియామకం





**అక్షర వేదం:సెప్టెంబర్ 25,రామగిరి.** గురువారం సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ బిఎంఎస్,ఆర్జీ త్రీ ఏరియా బ్రాంచ్ కార్యదర్శి రౌతు రమేష్ అధ్యక్షతన ముఖ్యఅతిథిగా ఉపాధ్యక్షులు అరుకాల ప్రసాద్,ఏ ఎల్ పి మైన్ ఫిట్ కమిటీ నియామకమైన సందర్భంగా ఏ ఎల్ పి మైన్ మేనేజర్ సునీల్ కుమార్ కు ధ్రువీకరణ పత్రం సమర్పించడం జరిగింది.ఫిట్ సెక్రటరీ గా మీనుగు సంతోష్,అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ కందుల మహేష్, చాట్ల వెంకటేష్, ఫిట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కనగంటి మహేష్,ఆర్.సాగర్,జి.తిరుపతి,తదితరులు నియామకమైనారు. అనంతరం బదిలీ పై వెళ్తున్న ఏ ఎల్ పి మైన్ మేనేజర్ సునీల్ కుమార్ ను శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ బిఎంఎస్ ఆర్జీ త్రీ ఏరియా ఆర్గనైజర్ సెక్రెటరీ జాడి వెంకటేష్,ఓసిపి వన్ ఫిట్ సెక్రటరీ పాకా కృష్ణ,ఏఎల్పి ఫిట్ కమిటీ సభ్యులు వెంకటేష్,సంతోష్,లక్ష్మణ్,తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# నేటి సమావేశానికి రైతులు అధిక సంఖ్యలో హాజరు కావాలి

**-రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వడి కృష్ణారావు పిలుపు**



**అక్షర వేదం/కోరుట్ల సెప్టెంబర్ 25:** కోరుట్ల నియోజకవర్గం లోని మల్లా పూర్ మండలం ముత్యంపేట ని జాం చక్కెర కర్మాగారం పునః ప్రారంభానికి నాంది గా నేడు రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, వేములవాడ శాసనసభ్యుడు రా ష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, రాష్ట్ర వ్యవసాయ శాఖ చెరకు అ భివృద్ధి మండలి పరిశ్రమల శాఖ ముఖ్య కార్యదర్శు ల తో పాటు జి ల్లాకు చెందిన శాసనసభ్యులు మా జీ మంత్రి జీవన్ రెడ్డి,కోరుట్ల నియో జకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జు వ్వడి నర్సింగరావు, తదితరులు స మావేశానికి వస్తున్నారనిరాష్ట్ర కాం గ్రెస్ పార్టీసీనియర్ నాయకులు జు వ్వడి కృష్ణారావు అన్నారు.నేడు ఫ్యాక్టరీ ఆవరణలో జరగనున్న స మావేశం వర్షాలు కురుస్తున్నందున రేపు కూడా వర్షాలు ఉన్నాయని వాతావరణ శాఖ హెచ్చరిక నేప థ్యంలో మెట్ పల్లి సమీపంలోని ఎ స్వీఎస్ ఫంక్షన్ హాల్ లో సమావే శం నిర్వహిస్తున్నట్లుకృష్ణారావు పే ర్కొన్నారు.ఆర్డీవో శ్రీనివాస్,డీఎస్పీ రాములు, స్థానిక రెవిన్యూ ఇతర అధికారులతో కలిసిగతం లో బీఆ ర్ఎస్ ప్రభుత్వం మూసివేసిన ము త్యంపేట నిజాం చక్కెర ఫ్యాక్టరీని నేడు సమావేశం జరగనున్న ఎస్వీ ఎస్ ఫంక్షన్ హాల్ ప్రాంగణాన్ని పరి శీలించి అనంతరం విలేకరులతో మాట్లాడారు.ఈ కార్యక్రమానికి రై తులు అధిక సంఖ్యలో హాజరుకా వాలని ఫ్యాక్టరీ మళ్ళీ ప్రారంభానికి అవసరమైన చెరకును ఈ ప్రాంతం లో నాటుతామని రైతులు ప్రభుత్వ నికి తెలియజేయాలని కోరారు. రై తులకు అన్ని విధాల అండగా ఉం టామని ఫ్యాక్టరీ ప్రారంభమే కాంగ్రె స్ పార్టీ ధ్యేయమని జువ్వడి కృష్ణా రావు అన్నారు.ఈ కార్యక్రమంలో మల్లాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ఇట్టేడి నారాయ ణరెడ్డి, మల్లాపూర్ మండల కాంగ్రె స్ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ అ ధ్యక్షులు జలపతి రెడ్డి, బ్లాక్ కాంగ్రె స్ కమిటీ అధ్యక్షుడు అల్లూరి మ హేందర్ రెడ్డి మెట్ పల్లి పట్టణ కాం గ్రెస్ పార్టీ అధ్యక్షుడు లింగం కోరుట్ల పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు న యీమ్,అంతడుపుల నర్సయ్య, షేక్ మొహమ్మద్, సిరిపురం రవీం దర్ తదితరులు ఉన్నారు

# యాదవ సంఘ భవన నిర్మాణా నికి స్థలం కేటాయింపు నిధులు మంజూరు చెపించండి


**– ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ కి వినతి పత్రం అందించిన యాద వ సంఘం జిల్లా నాయకులు**



**అక్షర వేదం/జగిత్యాల సెప్టెంబర్ 25:** జగిత్యాల జిల్లా కేంద్రంలోని ధరూర్ క్యాంపులో(లేదా అనువైనస్థలం లో)జగిత్యాల జిల్లా యాదవ సం ఘ భవనానికి స్థలం కేటాయించా లని భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయించాలని జగి త్యాల స్థానిక శాసన సభ్యులు డా క్టర్ మాకునూర్ సంజయ్ కుమార్ ని కలిసి వినతి పత్రం అందించిన యాదవ సంఘం జగిత్యాల జిల్లా అధ్యక్షుడు గనవేని మల్లేష్ యాద వ్ మరియు జిల్లా యాదవ సంఘం నాయకులు.భవన నిర్మాణానికి స్థ లం కేటాయించి భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయించడాని కి సానుకూలంగా స్పందించిన ఎ మ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ సానుకూలంగా స్పందించిన ఎమ్మె ల్యే సంజయ్ కుమార్ ని శాలు వాతో సన్మానించి కృతజ్ఞతలు తెలి పిన జగిత్యాల జిల్లా యాదవ సం ఘం నాయకులు.ఈ కార్యక్రమం లోజగిత్యాల జిల్లా యాదవ సం ఘం నాయకులు పాల్గొన్నారు.

# లాటరీ ద్వారా వైన్స్ షాపుల రిజర్వేషన్ కేటాయింపు ఖరారు

**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



**అక్షర వేదం ప్రతినిధి:పెద్దపల్లి , సెప్టెంబర్ 25:** లాటరీ పద్ధతి ద్వారా జిల్లాలో వైన్స్ షాపు రిజర్వేషన్ కేటాయింపు ఖరారు చేసామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల మేరకు వైన్స్ షాపుల రిజర్వేషన్ ఖరారు చేసే ప్రక్రియను గురువారం కలెక్టరేట్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, జిల్లాలో ఉన్న 74 ఏ4 వైన్స్ షాపుల్లో ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల మేరకు గౌడ కులస్థులకు 13 షాపులు, ఎస్సీలకు 8 షాపులు రిజర్వ్ చేసి సదరు షాపులను లాటరీ ద్వారా కేటాయిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. పారదర్శకంగా రిజర్వ్ వైన్ షాపులు కేటాయించే విధంగా మొత్తం ప్రక్రియను వీడియోగ్రాఫీ చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు మద్యం షాపులు కేటాయించే సమయంలో గౌడ కులస్థులకు 15%, ఎస్సీలకు 10%, ఎస్టీలకు 5% రిజర్వేషన్ కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని కలెక్టర్ తెలిపారు. పెద్దపల్లి జిల్లాలో ప్రభుత్వం గౌడ కులస్థులకు 13 షాపులు, ఎస్సీలకు 8 షాపులు కేటాయించిందని తెలిపారు. జిల్లాలో గౌడ కులస్థులకు షాపు నెం. లను, ఎస్సీలకు షాపు నెం. లను లాటరీ ద్వారా కలెక్టర్ ఎంపిక చేసారు జిల్లాలో మిగిలిన 53 షాపులకు అన్ని వర్గాల వారు దరఖాస్తు చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు.డిసెంబర్ 1,2025 నుంచి నవంబర్ 30,2027 వరకు ప్రస్తుతం కేటాయించే షాపుల లైసెన్స్ ఉంటుందని, ప్రతి షాపుకు రూ.3 లక్షల నాన్ %-% రిఫండబుల్ దరఖాస్తు రుసుముతో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని కలెక్టర్ తెలిపారు. వైన్ షాపు కేటాయింపు ప్రక్రియ నోటిఫికేషన్ విడుదల, దరఖాస్తుల స్వీకరణ మొదలైన అంశాల షెడ్యూల్ ను అబ్కారీ శాఖ కమిషనర్/సంచాలకులు ప్రకటిస్తారని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అబ్కారీ శాఖ సూపరిండెంట్ మహిపాల్ రెడ్డి, బీసీ సంక్షేమ అధికారి రంగారెడ్డి, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి మండల రవీందర్, ఎక్సైజ్ సీఐ నాగేశ్వరరావు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా టి యు డబ్ల్యు జే ఐజే యూ జిల్లా అధ్యక్షుడు చీటి శ్రీని వాసరావు జన్మదిన వేడుకలు





**అక్షర వేదం/కోరుట్ల సెప్టెంబర్ 25:** టీయూడబ్ల్యూజే(ఐజేయు) జగి త్యాల జిల్లా అధ్యక్షులు చీటీ శ్రీని వాసరావు జన్మదిన వేడుకలు మె ట్ పల్లి ప్రెస్ క్లబ్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.అనంత రం నిరుపేదలకు అన్నదాన కార్యక్ర మం నిర్వహించారు.ఈ కార్యక్ర మంలోఅధ్యక్షుడు బూరం సంజీవ్, జనరల్ సెక్రెటరీ మహమ్మద్ అజీ మ్, ఉపాధ్యక్షులు జంగం విజయ్, సాజిద్ పాషా, గౌరవ అధ్యక్షులు మాసుల ప్రవీణ్ ,గౌరవ సలహాదా రులు దాసం కిషన్,క్యాషియర్ మ క్సూద్, జాయింట్ సెక్రెటరీ పుంద్ర శశికాంత్ రెడ్డి, పింజరి శివ,ఆర్గనై జింగ్ సెక్రెటరీ ఎండి సమీయుద్దీన్, కార్యవర్గ సభ్యులు పోనగాని మ హేందర్, కుర్ర రాజేందర్ ,యానం రాకేష్ ,రఫీ ఉల్లా, సోహెల్ , హైమ ద్, ముత్యాల రమేష్ , ఎండి అఫ్రో జ్,బాసెట్టి హరీష్ ,విజయసాగర్, సభ్యులు ఆగ సురేష్,బొల్లం రాజు, ఆదిల్ పాషా, ఏసమేని గణేష్, ఎం డి అభిద్, ఓంకార్ శ్రీనివాస్, రాజ శేఖర్, అమ్ముల ప్రవీణ్, తదితరు లు పాల్గొన్నారు.

# కోల్ ఇండియా స్థాయిలో రాణించాలి -జి.ఎం లు



**అక్షర వేదం:సెప్టెంబర్ 25,రామగిరి.** కోల్ ఇండియా స్థాయిలో రాణించి సింగరేణి సంస్థ పేరు నిలబెట్టాలని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు లు అన్నారు.రామగుండం-3,అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న కంపెనీ స్థాయి షటిల్ బ్యాడ్మింటన్,టేబుల్ టెన్నిస్ పోటీలను గురువారం కమ్యూనిటీ హాల్,సి.ఇ.ఆర్ క్లబ్ నందు రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు,అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు లు ముఖ్య అతిథులుగా పాల్గొని,పతాకావిష్కరణ గావించి ప్రారంభించారు.ఈ పోటీల్లో బెల్లంపల్లి-మందమర్రి,శ్రీరాంపూర్, రామగుండం -1,2 రామగుండం 3 -భూపాలపల్లి,మణుగూరు-ఇల్లందు, కార్పోరేట్-కొత్తగూడెం ఆరు రీజియన్ల నుండి సుమారు 150 మంది క్రీడాకారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడల వల్ల శారీరక దారుఢ్యం తోపాటు,మానసిక ఉల్లాసం కలుగుతుందని అన్నారు.సింగరేణి సంస్థ ఉద్యోగుల సంక్షేమంలో భాగంగా ఉద్యోగుల క్రీడల కోసం ప్రత్యేక బడ్జెట్ కేటాయిస్తూ క్రీడాకారులను ప్రోత్సహిస్తుందన్నారు.ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రతి క్రీడాకారుడు నైపుణ్యాన్ని పెంచుకొని రాణించాలని, ఆరోగ్యమైన ఉద్యోగులు ఉంటే,ఆరోగ్య సింగరేణి గా ఉంటుందన్నారు.కోల్ ఇండియా స్థాయి పోటీల్లో రాణించి సింగరేణి సంస్థ పేరు నిలబెట్టాలని అన్నారు.కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు ఎం.రామచంద్ర రెడ్డి,కోట రవీందర్ రెడ్డి,అధికారుల సంఘం ప్రతినిధి పి.మహేందర్, ఎస్వోటు జి.ఎం లు బండి నారాయణ,బి.వి.సత్య నారాయణ, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, గౌరవ కార్యదర్శి సాయిస్వరూప్, అసిస్టెంట్ స్పోర్ట్స్ సూపర్వైజర్ రమేష్,స్పోర్ట్స్ కోఆర్డినేటర్ జవ్వాజి అంజయ్య, ఇతర అధికారులు ,స్పోర్ట్స్ సూపర్వైజర్లు ,కార్మిక సంఘాల నాయకులు,క్రీడాకారులు పాల్గొన్నారు.

# పరిసరాలు శుభ్రంగా ఉండే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**- జి.ఎం లు**




**అక్షర వేదం సెప్టెంబర్ 25 రామగిరి**
పరిసరాలు శుభ్రంగా ఉండే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకర రావు,అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు లు అన్నారు.
రామగుండం-3 & అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలోని జిఎం కార్యాలయ ఆవరణలో నిర్వహించిన స్వచ్ఛత హి సేవా లో భాగంగా గురువారం ప్రత్యేకంగా "ఏక్ దిన్, ఏక్ గంట, ఏక్ సాత్" అనే కార్యమాన్ని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు గార్లు ముఖ్య అతిథులుగా పాల్గొని పరిసరాలను శుభ్రపరిచే కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ వారి ఆదేశాల మేరకు ప్రభుత్వ రంగ సంస్థలలో ఈ నెల 17వ తేదీ నుండి అక్టోబర్ 02వ తేదీ వరకు నిర్వహిస్తున్న స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో పరిసరాలను శుభ్రపరిచే కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ క్యాంపెయిన్ లో భాగంగా వివిధ గనులు, విభాగాలలోని కార్యాలయాలు, నివాస ప్రదేశాలతో పాటు పరిసరాలు కూడా పరిశుభ్రంగా ఉండే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు ఎం.రామచంద్రరెడ్డి, కోట రవీందర్ రెడ్డి, అధికారుల సంఘం అధ్యక్షుడు సి.హెచ్.వెంకట రమణ, ఇంచార్జ్ ఎస్వోటుజిఎం బి.వి.సత్య నారాయణ, పర్యావరణ అధికారి పి.రాజారెడ్డి, సివిల్ డిజిఎం రాజేంద్ర కుమార్, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ షబ్బిరుద్దీన్, ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బతుకమ్మ వేడుకలు.



**అక్షర వేదం ప్రతినిధి: కమాన్ పూర్ సెప్టెంబర్ 25.** కమాన్ పూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం వైద్య సిబ్బంది మహిళలు బతుకమ్మ వేడుకలను నిర్వహించారు. బతుకమ్మ పండుగ ఉత్సవాలలో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది ఏఎన్ఎం లు ఆశా వర్కర్లు బతుకమ్మ వేడుకల్లో పాల్గొని తెలంగాణ యాసలో పాటలు పాడారు. వివిధ రకాల పూలతో బతుకమ్మలను తయారుచేసి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద బతుకమ్మకు పూజలు చేసి బతుకమ్మ వేడుకలను నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో బాల భారతి ఇందిరా శైలజ శ్యామల శ్రీలత మెటీరియ కృష్ణవేణి మల్లీశ్వరి పుష్పలత కృష్ణవేణి పుష్పలత హేమలత శ్రీలత సునీత తదితరులు పాల్గొన్నారు.

## వర్షం ప్రభావంతో సింగరేణి అర్జీత్రి - ఓసీపీలలో బొగ్గు ఉత్పత్తికి అంతరాయం రోజుకు 20,000 టన్నుల బొగ్గు ఉత్పత్తి నష్టం



**అక్షరవేదం ప్రతినిధి:పెద్దపల్లి సెప్టెంబర్ 25:** సింగరేణి పారిశ్రామిక ప్రాంతంలో గత రాత్రి నుంచి కురుస్తున్న వర్షాల కారణంగా సింగరేణి బొగ్గు ఉత్పత్తిపై తీవ్ర ప్రభావం పడింది, ముఖ్యంగా ఆర్జీత్రీలోని ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టులు,( ఉపరితల గనులు) వర్షపు నీటితో నిండిపోవడంతో ఎక్కడి యంత్రాలు అక్కడే నిలిచిపోయి ఉత్పత్తి స్తంభించిపోయింది. అర్జీత్రీలోని ఓసిపి 1, ఓసిపి 2 గనుల్లో భారీ యంత్రాలు ఎక్స్ కవే టరులు, డంపర్లు కదలని పరిస్థితుల్లో నిలిచి ఉన్నట్లు, వర్షం నిరంతరంగా కురుస్తుండడంతో పనులు ప్రారంభించడం కష్టమని తెలిపారు. వర్షం కారణంగా రోజుకు సుమారు 20 వేల టన్నుల బొగ్గు ఉత్పత్తి నష్టపోతుందన్నారు, వర్షం ఇలాగే కొనసాగితే ఉత్పత్తి పూర్తిగా నిలిచిపోయే అవకాశం ఉందని అధికారులు హెచ్చరించారు పరిస్థితిని అంజనా వేసేందుకు సింగరేణి ఉన్నత అధికారులు గనులను సందర్శించి చర్యలు చేపట్టాలని సూచనలను జారీ చేశారు, వాతావరణ శాఖ సమాచారం ప్రకారం వచ్చే 24 గంటలు కూడా ఈ ప్రాంతంలో మోస్తారు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నట్లు,ఈ సందర్భంగా యంత్రాలకు ఎలాంటి నష్టం జరగకుండా చర్యలు చేపట్టామని అధికారులు తెలిపారు.


# విద్యార్థుల సౌకర్యార్థం చేపట్టిన పనులను వేగవంతం చేయాలి

## - కలెక్టర్ కుమార్ దీపక్



**అక్షర వేదం, చెన్నూరు, సెప్టెంబర్ 25**
ప్రభుత్వ విద్యా సంస్థలలో విద్యార్థుల సౌకర్యార్థం చేపట్టిన పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని చెన్నూర్ మండలం కిష్టంపేట లో గల ప్రభుత్వ డిగ్రీ కళాశాలను సందర్శించి కళాశాల పరిధిలో కొనసాగుతున్న నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యారంగాన్ని అభివృద్ధి చేసి విద్యార్థులకు సకల సౌకర్యాలతో కూడిన నాణ్యమైన విద్యను అందించేందుకు చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. చెన్నూర్ మండల కేంద్రంలో గల గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలుర ఉన్నత పాఠశాల (ఇ/మీ) పరిధిలో జరుగుతున్న నిర్మాణం పనులను మండల పరిషత్ అభివృద్ధి అధికారి మోహన్ తో కలిసి పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసే విధంగా పర్యవేక్షించాలని, గుత్తేదారుల సమన్వయంతో చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ తో కలిసి చెన్నూర్ పట్టణంలో కొనసాగుతున్న పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులను పరిశీలించి పనులను వేగవంతం చేయాలని తెలిపారు. స్థానిక ప్రజలకు వేగవంతమైన, మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేయడం జరుగుతుందని, పనులు త్వరగా పూర్తిచేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. అమృత్ 2.0 పథకం క్రింద చేపట్టిన వాటర్ ట్యాంక్ నిర్మాణ పనులను పరిశీలించారు. అమృత్ 2.0 పథకంలో నీటి ట్యాంకుల ద్వారా ప్రతి ఇంటికి సరిపడా నీటిని అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పలు వివాహాలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి



**అక్షర వేదం/ వనపర్తి:**
శ్రీనివాసపూర్ బిజీనా గడ్డ తండా కి చెందిన అనిత & బాబు నాయక్ వివాహానికి హాజరైన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.వనపర్తి మండలం కడుకుంట్ల గ్రామానికి చెందిన గొడుగు మహేష్ & మానస ల వివాహానికి హాజరైనమాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మాణిక్యం, శ్రీనివాస్ పూర్ నరసింహ, చిట్యాల రాము, బాలకృష్ణ, బాబు నాయక్, సీనియర్ నాయకులు శ్రీను, మనీష్, సింగిల్ విండో డైరెక్టర్ చిన్నా రెడ్డి,గ్రామాధ్యక్షులు వెంకట్ సాగర్, తదితరులు పాల్గొన్నారు.

# మంచిర్యాల జిల్లాలో డ్రా పద్ధతిన రిజర్వేషన్ ప్రకారం మద్యం దుకాణాల కేటాయింపు

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**అక్షర వేదం, మంచిర్యాల్, సెప్టెంబర్ 25**
మంచిర్యాల జిల్లాలోని 73 ఏ4 మద్యం దుకాణాలలో డ్రా పద్ధతిన ఎస్.సి., ఎస్.టి., గౌడ కులస్తులకు రిజర్వేషన్ ప్రకారం మద్యం దుకాణాలను కేటాయించడం జరిగిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా ఆబ్కారీ- మద్య నిషేధ, జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి, మంచిర్యాల, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి, మంచిర్యాల, జిల్లా గిరిజన అభివృద్ధి శాఖల అధికారులతో కలిసి మద్యం షాపుల రిజర్వేషన్ సంబంధిత డ్రా కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని 73 ఏ4 మద్యం దుకాణాలలో రిజర్వేషన్ ప్రకారం మద్యం దుకాణాలను డ్రా పద్ధతిన ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. ఏజెన్సీ ప్రాంతమైన మందమర్రి మున్సిపల్ ప్రాంతంలోని 6 మద్యం దుకాణాలను డ్రా పద్ధతిన కాకుండా షెడ్యూల్డ్ తెగల అభ్యర్థులకు కేటాయించడం జరిగిందని తెలిపారు. ఎస్.సి. లకు 11, 22, 26, 36, 42, 45, 61, 64, 65, 67 నంబర్లు గల దుకాణాలు, గౌడ కులస్తులకు 9, 13, 29, 31, 37, 59 నంబర్లు గల దుకాణాలను రిజర్వేషన్ ప్రకారం డ్రా పద్ధతిన కేటాయించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు జూనియర్ కళాశాలలో తల్లిదండ్రుల

## - అధ్యాపకుల సమావేశం జిల్లా ఇంటర్మీడియట్ అధికారి కల్పన



**అక్షరవేదం ప్రతినిధి:పెద్దపల్లి, సెప్టెంబర్ -25:**
నేడు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మెగా తల్లిదండ్రుల - అధ్యాపకుల సమావేశం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఇంటర్మీడియట్ అధికారి కల్పన గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.పెద్దపల్లి జిల్లాలోని 14 ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్, అధ్యాపకుల ఆధ్వర్యంలో సెప్టెంబర్ శుక్రవారం రోజున ఒకేసారి తల్లిదండ్రుల - అధ్యాపకుల పరస్పర సమావేశం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశం ద్వారా విద్యార్థుల విద్యా ప్రగతి క్రమశిక్షణ హాజరు సమగ్ర అభివృద్ధిపై చర్చలు జరుగనున్నాయని అన్నారు.విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో తల్లిదండ్రులు అధ్యాపకులు సహకారం అత్యంత కీలకమని, ఈ సమావేశాల ద్వారా విద్యా ప్రమాణాలు మరింత బలోపేతం అవుతాయని అన్నారు. తల్లిదండ్రుల అధ్యాపకుల సమావేశానికి తల్లిదండ్రులకు ఆహ్వాన పత్రికల ద్వారా ఆహ్వానించామని, తల్లిదండ్రులు తప్పనిసరిగా ఈ సమావేశానికి హాజరై విద్యార్థులు అభ్యున్నతికి సహకారం అందించాలని జిల్లా ఇంటర్మీడియట్ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# జి అర్ బ్రదర్స్ వారి మాతృ మూర్తి దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి



**అక్షర వేదం/ వనపర్తి:**
వనపర్తి పట్టణం, నాగవరంకి చెందిన బీ అర్ యస్ పార్టీ సీనియర్ నాయకులు జి అర్ బ్రదర్స్ మాతృమూర్తి కీ"శే" జింకల లక్ష్మి దేవమ్మ దశ దినకర్మ కార్యక్రమానికి హాజరై చిత్ర పటానికి నివాళులు అర్పించిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి వారి,కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కే. మాణిక్యం, మాజీ కౌన్సిలర్ నాగన్న యాదవ్, లక్ష్మీనారాయణ, చిట్యాల రాము తదితరులు పాల్గొన్నారు

# అమ్మవారి దీవెనలు అందరిపై ఉండాలే



**అక్షర వేదం, జైపూర్ సెప్టెంబర్ 25**
మంచిర్యాల జిల్లా జైపూర్ మండలంలోని శ్రీ సాయి గణేష్ మండలి, అమ్మ భవాని యూత్ జైపూర్ ఆధ్వర్యంలో దుర్గ శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. నవరాత్రిలో భాగంగా ఈరోజు నాల్గవ రోజు అన్నపూర్ణా దేవిగా అమ్మవారు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వాములు గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా గ్రామంలోని ప్రజలు భవాని మాల దారణ వేసుకొని దుర్గామాతను దర్శించుకుని అమ్మవారి దీవెనలు, ఆశీస్సులు అందరిపై ఉండాలని వేడుకున్నారు. దేవి శరన్నవరాత్రోత్సవాల్లో బాగంగా జైపూర్ మండలం ప్రతిష్టించిన దుర్గామాత దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. మండలంలోని ప్రజలు అమ్మవారి దీవెనలతో సంతోషంగా సుభిక్షంగా ఉండాలని వేడుకున్నట్ల తెలిపారు.

# బాల్య స్నేహితుడు విజయరామరాజుకు నివాళులర్పించిన డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి



**అక్షర వేదం/ వనపర్తి :**
హైదరాబాద్ లో వనపర్తి పట్టణానికి చెందిన బాల్య స్నేహితులు, హైకోర్టు న్యాయవాది విజయరామరాజు వారి దశదినకర్మ కు హాజరై పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించిన రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి విజయరామరాజు లేనిబాధ నుంచి కోలుకొని ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులకు మనోధైర్యం చెప్పారు.

# గ్రామాలలో చేపట్టాల్సిన పారిశుధ్య కార్యక్రమాలు తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలు


## జిల్లా పంచాయతీ అధికారి డి.వెంకటేశ్వర్ రావ్



**అక్షర వేదం, జైపూర్, మంచిర్యాల్, సెప్టెంబర్ 25**
మంచిర్యాల జిల్లా పంచాయతీ అధికారి డి. వెంకటేశ్వర్ రావ్ జిల్లాలో గల సమస్త డివిజనల్ పంచాయతీ అధికారులు, మండల పంచాయతీ అధికారులతో గ్రామాలలో చేపట్టాల్సిన పారిశుధ్య కార్యక్రమాలు తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలు, అభివృద్ధి కార్యక్రమాల అమలుపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో భాగంగా క్షేత్ర స్థాయి అధికారుల తనిఖీలు, పంచాయతీ కార్యదర్శుల అటెండెన్స్, పౌర సేవలు, 15వ ఆర్థిక సంఘం ద్వారా విడుదలైన నిధుల వినియోగం, గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణాలు, అడిట్, గ్రామ పంచాయతీలలో చేపడుతున్న పారిశుధ్య పనులు మొదలైన అంశాలను సమీక్షించారు.ఈ కార్యక్రమంలో జిల్లాలోని డివిజనల్ పంచాయతీ అధికారులు, అన్ని మండలాల పంచాయతీ అధికారులు, జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# పరుగు పందెంలో బంగారు పథకం సాధించిన ఆ"నంది"ని..!

## - అథ్లెటిక్స్ లో అండర్- 16 సం, ల విభాగంలో... 600 మీటర్ల పరుగు పందెంలో గోల్డ్ మెడల్... గుంటూరు నాగార్జున యూనివర్సిటీలో సౌత్ ఇండియా అథ్లెటిక్స్ పోటీలు..





**అక్షర వేదం ప్రతినిధి:కమాన్ పూర్, సెప్టెంబర్ 25:**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని గుంటూర్ నాగార్జున యూనివర్సిటీలో ఈ నెల 24 న అథ్లెటిక్స్ సౌత్ ఇండియా అండర్ - 16 విభాగంలో 600 మీటర్లలో కమాన్ పూర్ మండల కేంద్రానికి చెందిన నల్లవెల్లి ఆనందిని అత్యుత్తమ ప్రతిభ కనబర్చి "గోల్డ్ మెడల్" సాధించింది.కమాన్ పూర్ మండల కేంద్రానికి చెందిన నల్లవెల్లి భారతి - శంకర్ ల కుమార్తె. 2019 నుండి వివిధ స్థాయిల్లో నిర్వహిస్తున్న అథ్లెటిక్స్ పోటీల్లో అండర్ - 12, 14, 16 విభాగాల్లో పాల్గొని ఎన్నో మెడల్స్ సాధించింది ఆనందిని.ఈ సందర్భంగా ఆనందిని కోచ్ సుబ్బారావు, అథ్లెటిక్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి సారంగపాణి, పెద్దపల్లి జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి గట్టయ్య, కమాన్ పూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సుధాకర్, కమాన్ పూర్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు సాన రామకృష్ణారెడడ్డి లతో పాటు గ్రామ పెద్దలు కుటుంబ సభ్యులు అభినందించినారు.

# నూతన వ్యవసాయ మార్కెట్ యార్డ్ మంజూరు

## ప్రత్యేక దృష్టి సారించిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

**అక్షర వేదం/ వనపర్తి :**
గోపాల్పేట, రేవల్లి, ఏదుల నూతన వ్యవసాయ మార్కెట్ యార్డ్ నిర్మాణానికి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్
ఇందుకు సంబంధించి జీవో ఎంఎస్ నంబర్ 112 జారీరాష్ట్ర ముఖ్యమంత్రి మాన్యశ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి కి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పెరుగుతున్న వ్యవసాయం, పంటల దిగుబడులను, అన్నదాతల రవాణా ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని వనపర్తి నియోజకవర్గ పరిధిలో కొత్త వ్యవసాయ మార్కెట్ యార్డు నిర్మాణం కోసం తూడి మేఘారెడ్డి అభ్యర్థన మేరకు సానుకూలంగా స్పందించిన రాష్ట్ర ప్రభుత్వం ఈ మార్కెట్ యార్డ్ నిర్మాణంతో గోపాల్పేట, రేవల్లి, ఏదుల మండలంలోని అన్నదాతల ఇబ్బందులు తీరనున్నాయి.త్వరలోనే రిజర్వేషన్స్ ప్రాతిపాదికన ఈ మార్కెట్ యార్డుకు సంబంధించిన కమిటీనీ ఏర్పాటు చేయనున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ మార్కెట్ యార్డ్ నిర్మాణానికి సంబంధించి అనుమతులు జారీ చేసేందుకు సహకరించిన ఇంచార్జ్ మంత్రి దామోదర రాజనర్సింహ కి, జిల్లా మంత్రులు వాకిటి శ్రీహరి కి,



జూపల్లి కృష్ణారావు కి, నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి కి ఎమ్మెల్యే ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# దుర్గా మాతలను దర్శించుకొన్న మాజీ ఎంపీటీసీ, సుందరం ఫౌండేషన్ ఫౌండర్

## - బోనాల వెంకటస్వామి



**అక్షర వేదం ప్రతినిధి :**
కమాన్ పూర్ సెప్టెంబర్ 25: శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని కమాన్ పూర్ గ్రామపంచాయతీ పరిధిలోని బాపూజీ నగర్ మరియు కిష్టంపల్లె లో గల దుర్గామాతలను సుందరం ఫౌండేషన్ ఫౌండర్ బోనాల వెంకటస్వామి గురువారం రోజున దర్శించుకొని దాదాపు 17వేల రూపాయల నగదు విరాళాలు దేవతా మూర్తులకు అందజేశారు. ఈకార్యక్రమంలో భవానీ మాత దీక్ష పరులు,సంబంధిత యూత్ అధ్యక్షులు,యూత్ సభ్యులతో పాటు భక్తులు పాల్గొన్నారు.

# గోదావరి తీర ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## జైపూర్ తహసిల్దార్ వనజ రెడ్డి

**అక్షర వేదం, జైపూర్, సెప్టెంబర్ 25**



మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం లోని సుందిళ్ల ప్రాజెక్టు కు ఎల్లంపల్లి ప్రాజెక్టు గేట్లు ఎత్తి నీటిని వదులుతున్నందున గోదావరి పరివాహక ప్రాంత పార్వతి బ్యారేజ్ గేట్లు ఎత్తి వేయడంతో గోదావరి పరివాహక ప్రాంత వేలాల గోదావరి పుష్కరఘట్ వద్ద వరద పరిస్థితిని పరిశీలించి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహసిల్దార్ వనజ రెడ్డి సూచించారు.చెన్నూర్ ఆర్ డబ్ల్యూ స్ డి ఈ (మిషన్ భగీరథ ), వేలాల స్పెషల్ వేలాల స్పెషల్ ఆఫీసర్ విద్యాసాగర్ తో కలసి పరిశీలించారు. వరద నీటిని అంచనా వేసి ఎప్పటికప్పుడు తెలియజేస్తామని కోరారు. వేలాల, శివరాం, పౌనూర్ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.వేలాల గోదావరి పుష్కరఘట్ వద్ద వరద పరిస్థితి ని పరిశీలించి, ప్రజలు గొర్ల కాపర్లు ఎవరు కూడా నదిలోకి వెళ్ళకూడదు అని ఆదేశాలు జారీ చేశారు. వరదలు తగ్గుముఖం పట్టే వరకు గ్రామస్తులు జాగ్రత్తగా ఉండాలని జైపూర్ తహసీల్దార్ వనజారెడ్డి, చెన్నూర్ ఆర్ డబ్ల్యూ స్ డి ఈ (మిషన్ భగీరథ ), వేలాల స్పెషల్ ఆఫీసర్ విద్యసాగర్ కోరారు.

# ఇంతదాకా ఒక లెక్క...!! ఇప్పటి నుండి మరో లెక్కా...!!!

## వైద్యులకు ఇబ్బంది లేకుండా చూస్తాం..., ప్రజలను ఇబ్బంది పెడితే మాత్రం సహించం...!!!



**అక్షర వేదం /మహబూబాబాద్ జిల్లా ఆసుపత్రి :-సెప్టెంబర్ 25.**
వైద్యులకు ఇబ్బంది లేకుండా చూస్తాం..., ప్రజలను ఇబ్బంది పెడితే మాత్రం సహించం...!!! సిసి కెమేరాలు ఏర్పాటు చేయాలి.., ఔట్ పోస్ట్ నిరంతరాయంగా అందుబాటులో ఉంటుంది.. వైద్యులు ఎప్పుడూ అందుబాటులో ఉండాలి, వైద్యపరీక్షలు వెంట..వెంటనే నిర్వహించాలి, నాణ్యమైన వైద్యసేవలు అందించాలి, పరిశుభ్రత ఖచ్చితంగా పాటించాలి...నిరంతర నిఘా.., పర్యవేక్షణ.., పరిశీలన కొనసాగుతూనే ఉంటాయి..మహబూబాబాద్ జిల్లా ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసి, ఇంచార్జ్ సూపరింటెండెంట్ డాక్టర్ జగదీష్ కు పలుసూచనలు చేసిన మహబూబాబాద్ జిల్లాకలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాద్ కేకన్..లి

# జమ్ములమ్మ సేవలో ఎంపీ డీకే. అరుణ



**అక్షర వేదం /జోగులాంబ గద్వాల :**
గద్వాలలోని ప్రముఖ జములమ్మ పరుశరామ స్వామి ఆలయంలో ఎంపీ డీకే. అరుణ పూజలు దేవి శరన్నవరాత్రి వేడుకల్లో భాగంగా శాఖంబారి రూపంలో దర్శనం ఇచ్చిన జమ్ములమ్మ అమ్మవారిని దర్శించుకునన్న ఎంపీ
మంంగళ వాయిధ్యాలు, పూర్ణకుంభంతో సాధర స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేసిన ఈవో పురేందేర్, ఆలయ అర్చకులు
మొక్కలు నాటిన డీకే అరుణ ఆలయ ఆవరణలో ఎంపీ డీకే అరుణ ఆధ్వర్యంలో సేవాపక్వాడ (స్వచ్ఛ భారత్) కార్యక్రమం
ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు,జిల్లా ప్రధాన కార్యదర్శి శ్యామ్ రావ్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్లు బండల వెంకట రాములు, అక్కల రమదేవి తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ జిల్లా స్కూల్ ఎడ్యుకేషన్ కార్యాలయంలో ఘనంగా బతుకమ్మ సంబురాలు

**-హాజరైన జిల్లా విద్యాశాఖ అధికారిణి ఆర్.రోహిణి, టీఎన్జీఓ కేంద్ర సంఘం రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్, ప్రధానకార్యదర్శి డాక్టర్ ఎస్.ఎమ్.హుస్సేనీ**



**హైదరాబాద్, సెప్టెంబర్ 25 :(అక్షర వేదం)**
నగరంలోని గన్ ఫౌండ్రిలో గల తెలంగాణ పాఠశాల విద్యాశాఖ కార్యాలయంలో గురువారం దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు, బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ ఎన్జీఓల సంఘం హైదరాబాద్ జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్, టీఎన్జీఓస్ స్కూల్ ఎడ్యుకేషన్ విభాగం అధ్యక్షులు కె.ఆర్.రాజ్ కుమార్, కార్యదర్శి ఎమ్.భాస్కర్, కోశాధికారి ఎస్.డి.ప్రేమ్ కుమార్, ఎగ్జిక్యూటివ్ సభ్యుల నేతృత్వంలో నిర్వహించిన ఈ వేడుకల్లో భాగంగా కాత్యాయని దేవి అలంకరణలో అమ్మవారి ఆరాధనోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీఎన్జీఓ కేంద్ర సంఘం రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్, ప్రధానకార్యదర్శి డాక్టర్ ఎస్.ఎమ్.హుస్సేనీ(ముజీబ్), జిల్లా విద్యాశాఖ అధికారిణి(డిఇఓ) ఆర్.రోహిణి తదితరులు ముఖ్య అతిథులుగా విచ్చేసి కాత్యాయని దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం బతుకమ్మ సంబరాలను ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మహిళా ఉద్యోగిణులతో కలిసి మారం జగదీశ్వర్, ఎస్.ఎమ్.హుస్సేనీ, ఆర్.రోహిణి, కె.ఆర్.రాజ్ కుమార్ కూడా బతుకమ్మ, కోలాటాలు ఆడుతూ సందడి చేశారు. ఈ సందర్భంగా మారం జగదీశ్వర్ మాట్లాడుతూ ప్రకృతితో పాటు మానవ సంబంధాలను మరింత పెంపొందించి బలోపేతం చేయడంలో బతుకమ్మ పండుగ ఎంతగానో దోహద పడిందని పేర్కొన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారిణి ఆర్.రోహిణి మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతీ, సంప్రదాయాన్ని, మహిళల ఔన్నత్యాన్ని చాటే బతుకమ్మ సంబరాలను నేడు హైదరాబాద్ జిల్లా స్కూల్ ఎడ్యుకేషన్ కార్యాలయ ప్రాంగణంలో ఘనంగా జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా అందరూ బాగుండాలని, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షిస్తూ అధికారులు, ఉద్యోగులందరికీ బతుకమ్మ, దసరా పండుగ శుభాకాంక్షలు ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీఓ యూనియన్ కేంద్ర సంఘం కోశాధికారి సత్యనారాయణ గౌడ్, టీఎన్జీఓ యూనియన్ నగర అధ్యక్షుడు కె.శ్రీకాంత్, కరీంనగర్ జిల్లా కార్యదర్శి లక్ష్మణ్, డిఇఓ కార్యాలయ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాసరెడ్డి, పరీక్షల విభాగం అసిస్టెంట్ కమిషనర్ మధుసూదన్, నగర అసోసియేట్ ప్రెసిడెంట్ నాగిరెడ్డి, ఉపాధ్యక్షుడు ఉమారెడ్డి, క్రీడల కార్యదర్శి శంకర్, జిల్లా సంయుక్త కార్యదర్శి ఖాలెద్, ప్రచార కార్యదర్శి వైదిశ్యాస్త్రి, అరుణజ్యోతి, హైమావతి, ఉమాదేవి, కనీస్ ఫాతిమా, మధునిక, పలువురు ఉద్యోగులు, మహిళామణులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆనందోత్సాహాలతో బతుకమ్మ ఆడిపాడుతూ సందడి చేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఎడ్యుకేషన్ అధికారులు, ఉద్యోగులు, మహిళామణులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# కారుణ్య నియామకాల్లో పట్టభద్రులైన వారసులకు క్లరికల్ గ్రేడ్-3 పోస్టులు

**డిప్యూటీ సీఎల్సీ సమక్షంలో గుర్తింపు కార్మిక సంఘం, సింగరేణి యాజమాన్యం ఒప్పందం.**



**అక్షరవేదం/గోదావరిఖని: సెప్టెంబర్ 25**
గని ప్రమాదాల్లో మరణించిన ఉద్యోగుల వారసులకు ఇచ్చే కారుణ్య నియామకాల్లో పట్టభద్రులైన అభ్యర్థులకు క్లరికల్ గ్రేడ్-3 పోస్టులను ఇవ్వడానికి యాజమాన్యం అంగీకరించింది. ఈ మేరకు గురువారం హైదరాబాద్ డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్ ఆఫీస్ లో గుర్తింపు కార్మిక సంఘం (సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్) కు, సింగరేణి యాజమాన్యానికి మధ్య ఒప్పందం కుదిరింది. గతంలో ఈ విద్యార్హత కలిగిన వారు జనరల్ అసిస్టెంట్ గా మాత్రమే పనిచేసే అవకాశం దక్కేది. 2009 లో జారీ చేసిన సర్క్యులర్ ప్రకారం టెక్నికల్ డిగ్రీలైన మైనింగ్, మెకానికల్, ఎలక్ట్రికల్, సివిల్ ఇంజినీరింగ్, డిప్లొమా(మైనింగ్ / మెకానికల్ / ఎలక్ట్రికల్), ఐటీఐ(ఎలక్ట్రికల్/ ఫిట్టర్/వెల్డర్) కోర్సులు పూర్తి చేసిన వారికి విద్యార్హతల కు తగిన ఉద్యోగాలు కల్పించడానికి అంగీకరించారు. ఇతర డిగ్రీలు కలిగిన అభ్యర్థులకు క్లరికల్ గ్రేడ్-3 పోస్టులో నియామకం కల్పించాలని సింగరేణిలో గుర్తింపు కార్మిక సంఘం చేసిన విజ్ఞప్తి పై జూన్ 27న జరిగిన డైరెక్టర్ (పా) స్థాయి 51వ నిర్మాణాత్మక సమావేశంలో చర్చించారు. సంస్థ సీఎండీ ఎన్.బలరామ్, డైరెక్టర్(పర్సనల్) గౌతమ్ పొట్రు ఆదేశాల మేరకు 2025 సెప్టెంబర్ 5న సింగరేణి ప్రధాన కార్యాలయంలో సింగరేణి గుర్తింపు కార్మిక సంఘంతో యాజమాన్యం ద్వైపాక్షిక ఒప్పందం చేసుకుంది. ఆ తర్వాత యూనియన్ ప్రతినిధులు, డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్ సమక్షంలో మరోమారు చర్చల అనంతరం త్రైపాక్షిక ఒప్పందానికి అంగీకరించడం తో గురువారం తాజా ఒప్పందం జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్ (సెంట్రల్) బిశ్వ భూషణ్ , సింగరేణి తరఫున డైరెక్టర్ (పా) గౌతమ్ పొట్రు, జిఎం(యూజి మైన్స్) వై.రఘు రామి రెడ్డి, జిఎం(పర్సనల్) ఐఆర్ & పిఎం కవితా నాయుడు, జిఎం(హెచ్ఆర్డి) టి.వెంకట రామ రెడ్డి, జిఎం(సివిల్) డి.వెంకటేశ్వర్లు, జిఎం (ఎంఎస్) రవి బొజ్జా, గుర్తింపు కార్మిక సంఘం అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, నాయకులు ఎం.రంగయ్య, కె.వీరభద్రయ్య, ఎం.సమ్మయ్య, మద్ది ఎల్లయ్య, వై.వి.రావు పాల్గొన్నారు.

# దేవి శరన్నవరాత్రి ఉత్సవాల ప్రత్యేక పూజల్లో పాల్గొన్న చిలువేరు సమ్మయ్య గౌడ్

**జగన్మాత కు 11 రోజులకు పట్టు వస్త్రాలు బహుకరించి ఆశీర్వాదం అందుకున్న సమ్మి గౌడ్**





**అక్షర వేదం /గ్రామం తాళ్లపూసపల్లి - కేసముద్రం మండలం:-సప్టెంబర్ 25.**
కేసముద్రం మండలం తాళ్ల పూస పల్లి గ్రామం లో అన్నదాత యూత్ అసోసియేషన్ కమిటీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు నరేటి కొమురయ్య గౌడ్, గౌడ సంఘం అధ్యక్షులు సత్తయ్య గౌడ్,గంగోత్రి సంఘం అధ్యక్షురాలు తీగల సునీత,మహిళా సోదరిమనులతో, కమిటీ సభ్యుల తో కలిసి దేవి ప్రత్యేక పూజల్లో పాల్గొన్న చిలువేరు గౌడ్..విగ్రహ దాతగా ముందుండి విగ్రహ ప్రతిష్టాపనలో పాల్గొని ప్రతీ రోజు అమ్మవారి అలంకరణలో భాగంగా పదకొండు రోజులకు 11 పట్టు వస్త్రాలు బహుకరించారు..ఈ సందర్భంగా సమ్మయ్య గౌడ్ మాట్లాడుతూ... ఆ దుర్గామాతతల్లి ప్రత్యేక పూజలలో పాల్గొని పట్టు వస్త్రాలు సమర్పించే చక్కటి అవకాశం నాకు కల్పించినందుకు ఆ జగన్మాతకు అదేవిధంగా కమిటీ సభ్యులందరికీ నా తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని,ఆ తల్లి తాళ్ల పూస పల్లి గ్రామ ప్రజలను, యువతను ప్రతి ఒక్క కుటుంబాన్ని సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో పాడి సంపదలతో సంపన్నులు అయ్యే విధంగా తల్లి ఆశీర్వాదం ఉండాలని కోరుకున్నారు. అదేవిధంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ... మాకు విగ్రహ దాతగా నిలిచి దుర్గామాతకు పట్టు వస్త్రాలు బహుకరించి మా ఆహ్వానం మేరకు పూజల్లో పాల్గొన్నందుకు సంతోషంగా ఉందని ఆ జగన్మాత ఆశీస్సులు సమ్మయ్య గౌడ్ కి వారి కుటుంబ సభ్యులకి ఎల్లవేళలా ఉండాలని వారి ఆశయాలు ఆ తల్లి నెరవేర్చాలా ప్రజలందరికీ అండగా ఉండడమే కాకుండా తనను ఉన్నత స్థాయికి చేరే విధంగా ఆ తల్లి ఆశీస్సులు ఉంటాయని అన్నారు..ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు కమలాకర్ గౌడ్,రాజు,హరీష్, రాజేష్,విజయ్, మధుకర్,సంతోష్, రాజేష్,నరేందర్, సురేష్, అనుదీప్,సురేష్, ప్రభాకర్,రమేష్,సాయి, హరీష్, బాలరాజు సత్యప్రసాద్, మహేష్, యాకన్న,వల్లాల రాజేందర్ గౌడ్,వంగ సురేందర్ గౌడ్,వల్లాల శ్రావణ్ గౌడ్,తీగల మనోజ్ గౌడ్,మెంచు వంశీ గౌడ్ తదితరులు పాల్గొన్నారు..

# ఆర్జీ1లో స్వచ్ఛోత్సవ్..!

**అక్షరవేదం/గోదావరిఖని: సెప్టెంబర్ 25**
భారత ప్రభుత్వ కోల్ మినిస్ట్రీ ఆదేశానుసారం అన్ని ప్రభుత్వ రంగ సంస్థలలో సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు నిర్వహిస్తున్న"స్వచ్ఛోత్సవ్" స్వచ్ఛతా హి సేవ 2025 ను గురువారం ఆర్జీ1 పవర్ హౌస్ కాలని లోని లైబ్రేరి లో ఏక్ దిన్.. ఏక్ గంట.. ఏక్ సాత్ .. అనే నినాదంతో స్వచ్ఛత హీ సేవ కార్యక్రమం నిర్వహించారు. పరిశుభ్రత పక్షోత్సవాలలో పరిశుభ్రత, పారిశుద్ధ్యం, స్థిరమైన జీవనశైలిని ప్రోత్సహించడమే లక్ష్యంగా స్వచ్ఛత గురించి అవగాహనకు కల్పించాలని, పరిసరాలలో చెత్త చెదారం పడేయకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలని, బహిరంగ మలమూత్ర విసర్జనలు చేయరాదని పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఎంఓఏఐ ప్రతినిధి క్రాంతి కుమార్, ఎఐటియుసి ప్రతినిది రాజు, ఇంచార్జ్ ఎన్విరాన్మెంట్ అధికారి మల్లిఖార్జున్ యాదవ్, సెక్యూరిటి అధికారి వీరా రెడ్డి, డిజీ.ఎం సివిల్ వర ప్రసాద్, పర్చేస్ అధికారి బీమా, డివైపియం వేణు, సీనియర్ పిఒ శ్రావణ్ కుమార్, హనుమంత రావు పాల్గొన్నారు.




# మానవత్వం చాటుకున్న ఎమ్మెల్యే మేఘా రెడ్డి

## 25 రోజుల్లో రూ.7లక్షల ఎల్ ఓ సి

**అక్షర వేదం/ వనపర్తి:**
డెఫ్ అండ్ డెం అమ్మాయికి మిషన్ కోసం రూ.7లక్షల ఎల్ ఓ సి మంజూరు చేయించిన ఎమ్మెల్యే
వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి మరోసారి తన మానవత్వాన్ని చాటుకున్నారు.గత నెల రోజుల క్రితం వనపర్తి పట్టణం రాయి గడ్డలోని నందమోని బాలరాజు వారి కుమార్తె రేవతి వివాహానికి హాజరయ్యారు.
ఈ సమయంలో పెళ్లి కుమార్తె రేవతి పుట్టుక నుంచి






డెఫ్ ఫ్ అండ్ డెం బాధితురాలు అని తెలుసుకున్నా ఆయన మనస్సు చెల్లించిపోయింది.తాను మాట్లాడే మాటలు వినలేకపోయినా ఆ పెళ్లికూతురుకు తన వంతు సహాయంగా ఆమెకు కావలసిన మిషన్ ను ఎంత విలువైన సరే ఇప్పిస్తానని మాట ఇచ్చారు.
అందుకు అనుగుణంగా ప్రత్యేక శ్రద్ధ తీసుకున్న ఎమ్మెల్యే కేవలం నెల రోజుల్లో అత్యాధునిక కాక్లేర్ ఇంప్లాంట్" మిషన్ కు సంబంధించి రూ.7లక్షల విలువైన ఎల్ఓసి నీ మంజూరు చేయించారు. భగవంతుడు రూపంలో ఎమ్మెల్యే మేఘా రెడ్డి కి కుటుంబ సభ్యులు మనస్ఫూర్తిగా రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహా కృతజ్ఞతలు తెలియజేశారు.

# భారతీయ ఆర్థిక వ్యవస్థ మార్పుకు కేంద్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టాలి...

కరెన్సీ – భూమి – విలువైన లోహాల పై సమీక్ష జరగాలి...
కరెన్సీపై వ్యాలీవ్ – ఇన్ వ్యాలీవ్ సంవత్సరాలు వేయాలి,
విప్లవాత్మక మార్పులతో బారత దేశం వెలిగిపోతుంది...
భారత ఆర్థిక వ్యవస్థలో పారదర్శకత–బ్లాక్ మనీ నిర్మూలనకు కీలక సూచనలు: లిసీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ డి. వై. గిరి
దేశ అభివృద్ధిని అడ్డుకుంటున్న ప్రధాన అడ్డంకి బ్లాక్ మనీ అనేది అందరికి తెలిసిన విషయం అయిన ఎవరికీ పట్టింపులేని పాలన వ్యవస్థ మనది. కొన్ని కఠోర నిర్ణయాలు భారత ప్రభుత్వం తీసుకుంటే కొన్ని సంవత్సరాలలోనే ప్రపంచంలో దేశం వెలిగిపోయే అవకాశాలు ఉంటాయి.

**కరెన్సీపై "వాలిడిటీ డేట్" విధానం**
ప్రతి నోటుపై కాలపరిమితి (వ్యాలిడిటీ డేట్) ఉంచడం ద్వారా, నిర్ధిష్ట కాలం తర్వాత ఆ నోటు ఆటోమేటిక్‌గా చెల్లుబాటు కాదని స్పష్టంగా ప్రజల కు అర్థం అవుతుంది. డబ్బు బ్లాక్ చేసే వారికి ఇటువంటి ప్రక్రియ ఒక పిడుగుపాటు లాంటిది అవుతుంది. దీని వల్ల పెద్ద మొత్తంలో నగదును దాచిపెట్టే అవకాశం తగ్గిపోతుంది. వ్యాలీవ్ మని రాకతో కరెన్సీ మార్చే సమయంలో బ్యాంకింగ్ వ్యవస్థలోకి పలు మార్పులు వచ్చి నగదు పెద్ద ఎత్తున జమ అయి డబ్బు లావాదేవీలపై కంట్రోల్ వచ్చి డిజిటల్ మని అవకాశం పెరుగుతుంది. బ్లాక్ మని అనేది ఎక్కడ కనిపించే అవకాశం ఉండదు.

**బంగారం మరియు ఇతర లోహ ఆస్తులపై డిక్లరేషన్ తప్పనిసరి**
ప్రజలు లేదా సంస్థలు కలిగిన బంగారం/విలువైన లోహాలును తప్పనిసరిగా ప్రజలు, ఆయా సంస్థలు ప్రభుత్వానికి డిక్లేర్ చేయాలి. డిక్లేర్ చేసిన బంగారం, ఇతర విలువైన లోహ వస్తువులనే నిజమైన ఆస్తిగా ప్రభుత్వం పరిగణించాలిబీ మిగతా ప్రకటించని ఆస్తులను చట్టపరంగా జప్తు చేయాలి...ఇది అక్రమ బంగారం కొనుగోలు–విక్రయాలను నియంత్రిస్తుంది.

**భూమిపై గరిష్ట సీలింగ్**
ఒక వ్యక్తి లేదా సంస్థకు గరిష్ట భూమి పరిమితి విధించాలి. ఎక్కువ భూమి వ్యక్తులు, సంస్థలు ఒకే దగ్గర కేంద్రీకృతం అవ్వడం వల్ల ఆహార భద్రతకు దారి తీస్తుంది. పేదలకు భూమి దూరం అవుతుంది. ఈ సీలింగ్ వల్ల భూ సమానతకు మేలు చేస్తుంది.

**వృథా భూములపై పన్నులు**
వ్యవసాయం చేయని భూములపై అధిక పన్ను విధించడం ద్వారా, భూమిని ఖాళీగా ఉంచకుండా రైతులు, యజమానులు వ్యవసాయం చేసే అవకాశం ఉంటుంది వ్యవసాయ వినియోగం పెరిగి ఆహార ఉత్పత్తి పెరుగుతుంది.

**రియల్ ఎస్టేట్ నియంత్రణ**
వ్యవసాయానికి పనికిరాని భూములకే రియల్ ఎస్టేట్ అనుమతులు ఇవ్వాలి. ఈ విధానం వల్ల పచ్చని భూములు రక్షింపబడతాయి, అనవసర రియల్ ఎస్టేట్ విస్తరణ తగ్గుతుంది. ఒకే కుటుంబం ఒక నిర్ధిష్ట స్థలంలో వారికి సరిపడే బహుళ అంతస్థుల భవనాలల్లో వారి ఉమ్మడి కుటుంబాలు వ్యక్తిగా అదే భవనాల్లో ఉంటే భూమి అనవసర వినియోగం తగ్గుతుంది. ఉమ్మడి కుటుంబ వ్యవస్థ బాగుపడుతుంది.

**ప్రభుత్వానికి లాభాలు**
బ్లాక్ మనీ చలామణి తగ్గిపోతుంది. ఆదాయ పన్ను వసూళ్లు పెరుగుతాయి. ప్రజలకు భూమి, బంగారం సమానంగా లభించే అవకాశం ఉంటుంది. దేశ ఆర్థిక వ్యవస్థ బలపడి దృవ్యోల్బణం తగ్గ ముఖం పట్టి బలమైన ఆర్థిక వ్యవస్థలో భారత దేశం ఉంటుంది. ఎలాంటి రాజకీయ సంఘర్షణలు వామపక్ష, విప్లవ, ఉద్యమాలకు చోటు ఉండదు.

**ప్రజలకు లాభాలు**
భూమి ప్రజలుకు అందరికి అందుబాటులోకి వస్తుంది. వ్యవసాయం వృద్ధి చెంది ప్రజల ఆర్థిక మూలాలు పెరిగిపోతుంది.
మోసపూరిత లావాదేవీలకు అడ్డుకట్ట. ఆర్థిక స్థిరత్వం చక్కబడి సమాన అభివృద్ధి ప్రజలకు ప్రభుత్వం అందించినట్లు అవుతుంది. ఆహార ఉత్పత్తులు అందరికి సమానంగా అందుబాటులోకి వచ్చి సామ్యవాద దేశం అవుతుంది.

**తుది సారాంశం**
కరెన్సీపై వాలిడిటీ సంవత్సరం పెట్టి నియంత్రణ చేయడం, ప్రజలు తమ బంగారం డిక్లరేషన్ ఇవ్వడం, ప్రజలు, సంస్థలా భూమికి సీలింగ్ ఇవ్వడం, వ్యవసాయ భూముల వృధా పెట్టకుండా వ్యవసాయయోగ్యం చేస్తే ఆహార ఉత్పత్తి పెరుగుతుంది. వృధా భూముల్లో రియల్ ఎస్టేట్, పరిశ్రమల స్థాపన జరిగేతే సేద్యం అయ్యే భూమి మిగులుతుంది. సంపన్నులు ఆదాయ పన్నులు అధికంగా చెల్లించగలరు. ఇటువంటి చర్యలు దేశ ఆర్థిక వ్యవస్థలో పారదర్శకతను పెంచుతాయి. ఈ విధానాలు అమలులోకి వస్తే భారతం బ్లాక్ మనీ రహిత, సమాన వనరుల దేశంగా ప్రపంచంలో అగ్రగామి అవుతుంది.
డి. వై. గిరి
ఇండిపెండెంట్ జర్నలిస్ట్
సెల్ : 7013667743



# వృత్తి విద్యపై మోడల్ స్కూల్ విద్యార్థులకు ఇంటర్న్ షిప్

**మహాముత్తారం సెప్టెంబర్25 నవభూమి:**
మహాముత్తారం మండలం దొబ్బలపాడు మోడల్ స్కూల్ జూనియర్ కళాశాల విద్యార్థులకి వృత్తి విద్యపై పది రోజుల పాటు ఇంటర్న్ షిప్ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ షరీఫ్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..దసరా సెలవులను పురస్కరించుకొని వృత్తి విద్య పట్ల అవగాహన కొరకు గారెపెల్లి శ్రీ లక్ష్మీ ప్రసన్న మగ్గం వర్క్ షాప్ లో ఇంటర్న్ షిప్ నిర్వహించినట్లు తెలిపారు. సాధారణ పాఠశాల రోజులతో పాటు సెలవు దినాలలో ప్రత్యేక శిక్షణ తీసుకోవడం ద్వారా విద్యార్థులలో వృత్తి విద్యపై నైపుణ్యం మరింత పెంపొందే అవకాశం ఉంటుందని అన్నారు. ఇందులో భాగంగానే విద్యార్థులకు పది రోజుల పాటు వృత్యంతర శిక్షణ అందించినట్లు తెలిపారు. శిక్షణ అనంతరం సర్టిఫికెట్స్ కూడా ఇవ్వబడతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్



ప్రిన్సిపాల్ ఎండి షరీఫ్, వొకేషనల్ టీచర్స్ మంత్రి తేజ, ఆలూరి అఖిల పాల్గొన్నారు.

# లద్నాపూర్ ఆర్ అండ్ ఆర్ ప్యాకేజ్ సభ్యులకు అండగా నేనున్నా

## మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

**అక్షర వేదం:సెప్టెంబర్ 25,రామగిరి.**
గురువారం 283 మంది ఆర్ అండ్ ఆర్ ప్యాకేజ్ సభ్యుల నిర్ణయం మేరకు పార్టీలకతీతంగా నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్ అండ్ ఆర్ కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ ఐటీ మంత్రి శ్రీధర్ బాబు ను కలిసి గ్రామంలో మిగిలి ఉన్న 283 మంది ఆర్ అండ్ ఆర్ కుటుంబ సభ్యులకు సంబంధించి న్యాయం జరగడం కోసం మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ను కలిసి లద్నాపూర్ గ్రామంలో మిగిలి ఉన్న 283 ప్యాకేజీ సమస్య వివరించగా వెంటనే ఆనాడు ప్రభుత్వంలో లేనప్పుడే మీకోసం అండగా పోరాటం చేశా మీకు ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే ఇచ్చిన మాట ప్రకారం మీ సమస్యకు సంబంధించి పూర్తి బాధ్యత నాదే అని ఆనాడు మీతో పాటు పోరాటంలో నేను కూడా పాల్గొన్న,మీతో కలిసి ధర్నాలో కూర్చున్న,మీ సమస్య పరిష్కారం బాధ్యత నాది గ్రామంలో పార్టీలకతీతంగా అందరు కలిసి మిగిలి ఉన్న 283 మంది ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ సభ్యులకు న్యాయం జరిగేలా పార్టీలకతీతంగా



కలిసి మెలిసి పని చేయండి మీకు అండగా నేనుంటా అని మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అన్నారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు,గ్రామ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ ఆది వరహాస్వామి హుండీ లెక్కింపు.



**అకకమాన్ పూర్ సెప్టెంబర్ 25:**
కమాన్ పూర్ మండల కేంద్రంలోని స్వయంభు ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ ఆది వరాహ స్వామి దేవస్థానం యందు గురువారం రోజున హుండీ లెక్కింపు చేయగా రూపాయలు 7,61,764/- వచ్చినవి వెండి బంగారము ఏమియు వెళ్ళలేదు ఇట్టి హుండీలు (తేదీ 26-3-2025 నుండి తేదీ 25-9-2025) ఆరు మాసములకు (ఇందులో ఉగాది పర్వదినము మరియు శ్రీ వరాహ స్వామి జయంతి ఉత్సవములు కలుపుకొని) భక్తులు సమర్పించిన కానుకలుగా వెల్లినవి, ఇట్టి హుండీలు విప్పి లెక్కించినప్పుడు దేవాదాయ శాఖ పరిశీలకులు పి.సత్యనారాయణ మరియు కార్యనిర్వాహణాధికారి కమాన్ పూర్ పోలీస్ శాఖ సిబ్బంది మరియు శ్రీ లక్ష్మీశ్రీనివాస సేవ ట్రస్ట్ కార్యదర్శి ప్రేమలత సభ్యులు మరియు భక్తులు ఆలయ అర్చక సిబ్బంది ఇట్టి లెక్కింపులో పాల్గొన్నారని ఆలయ ఈవో కాంతరెడ్డి తెలిపారు.

# వైద్యులకు పేషెంట్లకు సంధానకర్తలు ఫార్మసిస్టులు



**అక్షరవేదం/గోదావరిఖని: సెప్టెంబర్ 25**
ఆర్జీ1 సింగరేణి ఏరియా హాస్పిటల్ లో గురువారం అంతర్జాతీయ ఫార్మసీస్ట్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా డాక్టర్ బి అంబిక ఏసీఎమ్ఓ హాజరై 29మంది ఫార్మసిస్టులను శాలువాలు మెమొంటోలతో ఘనంగా సన్మానించారు. డాక్టర్ అంబికా మాట్లాడుతూ.. రోగులకు మందులు టాబ్లెట్లు పంపిణీ వాటిని వాడే విధానంలో సూచనలు, ఆరోగ్య సమస్యలు నివారణ విషయంలో తగు జాగ్రత్తలు అందిస్తారు. డాక్టర్లకు రోగులకు అనుసంధానకర్తగా ఫార్మసిస్టు వ్యవహరిస్తూ సరైన మందులను రోగులకు అందించడం, హాస్పిటల్ కి సంబంధించిన యంత్ర పరికరాలు సర్జికల్ డిస్పోజబుల్స్, మందులను సకాలంలో తెప్పించి రోగులకు అందించే విషయంలో ఫార్మసిస్టుల పాత్రను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీఎం ఓ ఏ ఐ అధికారి డాక్టర్ విష్ణుమూర్తి పేతాలజిస్ట్, డాక్టర్లు రమేష్, సతీష్, రామ్మోహన్, డాక్టర్ శ్రీనివాస్, అరవింద్, మురళీకృష్ణ సీనియర్ పర్సనల్ ఆఫీసర్ జీదుల శ్రీనివాస్, వేముల అశోక్, సింగరేణి ఏరియా హాస్పిటల్ మ్యాట్రిన్ నిర్మల కుమారి, సుమంగళి, దారా సుశీల అడప కుమారస్వామి ఫార్మసిస్టులు పద్మలత, సరోజ వెంకటేశ్వర్లు, రత్నమాల, శ్రీనివాస్, గౌరీ, విజయలక్ష్మి, లక్ష్మి, సంతోష్, ఫ్లారెన్స్ అధిక సంఖ్యలో ఫార్మసిస్టులు ఇన్చార్జి సిస్టర్స్ హాస్పటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# పెద్దపల్లి కలెక్టరేట్ లో బతుకమ్మ సంబరాలు



**అక్షరవేదం ప్రతినిధి:పెద్దపల్లి సెప్టెంబర్ 25:**



జిల్లా కలెక్టరేట్ లో బతుకమ్మ సంబరాలు ఘనంగా జరిగాయి. ఈ సంబరాలలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్, టీఎన్జీవో అధ్యక్షులు బొంకూరి శంకర్ ,జిల్లా అధికారులు, ఉద్యోగులు, తదితరులు ఈ పండుగ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఉద్యోగులు వివిధ రకాల పూలతో బతుకమ్మలను అలంకరించి వాడు చుట్టూ తిరుగుతూ సాంప్రదాయ బతుకమ్మ, పాటలు పాడారు. మహిళా ఉద్యోగులు కోలాటం సందడిగా పండుగ వాతా వరణాన్ని సృష్టించారు.

# సమిష్టి కృషితో నది పరిసరాలు స్వచ్ఛత సాధ్యం..!

**అక్షరవేదం/గోదావరిఖని: సెప్టెంబర్ 25**




సమిష్టి కృషితో స్వచ్ఛత సాధ్యమని రామగుండం నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి అన్నారు. స్వచ్ఛతా హీ సేవలో భాగంగా గురువారం గోదావరి నది పుష్కరఘాట్ వద్ద నిర్వహించిన "ఏక్ దిన్ ఏక్ ఘంటా ఏక్ సాత్: నేషన్‌వైడ్ వాలంటరీ శ్రమధాన్" కార్యక్రమంలో నగర పాలక సంస్థ సిబ్బంది , మెప్మా సిబ్బంది పాల్గొని సమగ్ర పరిశుభ్రత డ్రైవ్ చేపట్టి ఒడ్డున ఉన్న ప్లాస్టిక్ , చెత్త ఏరి వేశారు. ఈ సంధర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ , పరిశుభ్రతా క్రమ శిక్షణ సంస్కృతిని ప్రోత్సహించడానికి నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం ఒక మైలు రాయి అని అన్నారు. ఈ కార్యక్రమం సమిష్టి కృషి శక్తి ని నిరూపించిందని అన్నారు. నగర పాలక సంస్థ అసిస్టెంట్ కమిషనర్ వెంకటేశ్వర్లు , సెక్రెటరీ ఉమా మహేశ్వర్ రావు , ఎన్విరాన్ మెంటల్ ఇంజనీర్ మధుకర్ , ఎం ఐ ఎస్ ఆపరేటర్ శ్రీకాంత్ , మెప్మా సి ఓ లు ఊర్మిళ , శ్వేత . ప్రియ దర్శిని , వార్డు అధికారులు , సానిటరీ జవాన్లు , ఎకో వారియర్స్ ప్రతినిధులు శివ కృష్ణ , కరుణా కర్ , మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# నవరాత్రుల్లో అనేక రూపాలలో దర్శనమిస్తున్న అమ్మవారు

**అక్షర వేదం/మంథని,సెప్టెంబర్ 25:** దేశమంతటా శరన్నవరాత్రి ఉత్సవములు దేవి ఆలయాల్లో ఘనంగా నిర్వహిస్తున్నారు.ఇందులో భాగంగా గురువారం రోజున మహాలక్ష్మి కాత్యాయనీ దేవి అలంకరణలో పూజలు అందుకున్నారు.నవ దుర్గలలో ఆరవ అవతారం కాత్యాయని దేవి మాత.కోశ అనే ఒక ఋషి పార్వతీదేవి తనకి కూతురుగా జన్మించాలంటూ ఘోర తపస్సు చేయగా ఆ రుషి కూతురుగా కాత్యాయని దేవి జన్మించింది.అందువల్ల ఈ దేవి మాతకు కాత్యాయని అనే పేరు వచ్చింది.ఈ అవతారంలో దర్శనం ఇచ్చే ఆలయం కర్ణాటక రాష్ట్రంలో ఉంది.మంథని పట్టణంలోని మహాలక్ష్మి ఆలయంలో అమ్మవారిని దర్శించుకోని భక్తులు విశేష సంఖ్యలో తరలివచ్చారు.

**నవరాత్రి ఉత్సవం యొక్క విశిష్టత:**

శారదారాధ్యా శరదృతువులో ఆరాధింపబడే తల్లి శరదృతువులో ప్రకృతిలో వచ్చే మార్పులు కొన్ని రోగాలకు కారణమవుతాయి.కొన్ని బాధలు కూడా



కలిగిస్తాయి.కొన్ని వైపరీత్యాలు కూడా కనిపిస్తూ ఉంటాయి.అది ప్రకృతిలో వచ్చే పరిణామం.వాటిని యమ దంష్ట్రికలు అంటారు.వాటి బాధ రాకుండా ప్రకృతిని ప్రకృతిలోని జీవులను కాపాడడానికై ప్రకృతికి కూడా నియామకురాలైన పరాశక్తిని ఆరాధిస్తారు.ప్రకృతి క్షేమానికై,ప్రజా క్షేమానికై ఋషులు ఏర్పరచిన ఒక చక్కని పద్ధతి.శరన్నవరాత్రులలో అమ్మవారి ఆరాధన ఒక్కొక్కరూ ఒక్కొక్క పద్ధతిలో ఆరాధిస్తుంటారు. కొందరు యజ్ఞాల రూపంలో హెూమాలు చేస్తారు.కొంతమంది స్తోత్ర పారాయణలు చేస్తారు.కొంతమంది జపం చేస్తారు. కొంతమంది కలశం వంటివి స్థాపన చేసి తొమ్మిదిరోజులూ రెండుపూటలా పూజ చేస్తారు.వీటికి రక రకాల విధానాలున్నాయి.వారి శక్త్యనుసారం పూజిస్తుంటారు. కొందరు విద్యారూపంగా శ్రీచక్రం,కొంతమంది చండీదేవతను,దుర్గాదేవిని ఆరాధన చేస్తుంటారు.ఏదైనా ఒకే దేవిని వారి పద్ధతులలో కొలుస్తారు.ఒకే తల్లి అనేక రూపాలతో ఉన్నది అనే భావం తెలియడం కోసమే నవరాత్రులలో కొన్ని ఆలయాలలో ఒక్కొక్క రోజు ఒక్కొక్క అలంకారంలో అలంకరించి పూజిస్తుంటారు..

## అట్ల బతుకమ్మ శుభాకాంక్షలు..



**అక్షర వేదం/ మరిపెడ :-సెప్టెంబర్ 25.**
బతుకమ్మ పండుగ లోని సారాంశం ఆడబిడ్డల తో కలకలలాడే మన ఇంటి పండుగ మన తెలఃగాణ పండుగ.పూల వసంతమై పొలాల నుండి చేరి,
పసుపు కుంకుమలతో పల్లెలో పరిమళించి,
గ్రామదేవతల గుండెలో వెలుగై వెలసే
భక్తిగీతాల పర్వదినం బతుకమ్మ.

తంగేడు, గుమ్మడి, బంతి గన్నేరు,
మల్లె, మంకెన, కనకాంబరాల రంగులు
స్త్రీల చేతుల్లో శ్రీచక్రమేరు లావణ్యంగా,
అమ్మవారికి సృజనాత్మక నైవేద్యంగా.

ఆదిపరాశక్తి పూల రూపమై వెలసి,
లక్ష్మిపార్వతుల మూర్తులై దర్శనమిచ్చి,
పల్లె గూటికో, ఊరి మధ్యకో
భక్తిని, ఉత్సాహాన్ని పంచే వేడుక బతుకమ్మ.

దప్పుల మ్రోగే దరువు, కోలాటపు కేరింత,
గీతాల్లో జలజలమని కారే స్త్రీల మనసు
కష్టాలు, ఆనందాలు, అనురాగ గాథలు
బతుకమ్మ పాటల్లో నిత్యం మేళవించి.

పులిహోర, పెసరిపిండి తీపి, దధ్యోదనం, పాయసం సామూహిక శక్తిని ప్రసాదమై పంచి,
"మనది నాది కాదు, మనదే అన్నీ"
అనిచెప్పే సామాజిక సందేశం.

గౌరీదేవి మేల్కొలుపు గాథ,
జగజ్జనని జాగృతి జ్ఞాపకం
అదే ఆశ్వయుజం తొమ్మిదిరోజులు
పూల గోపురమై వెలిగే సంప్రదాయం.

బతుకమ్మ చుట్టూ భ్రమరాల గానమై,
సుగంధాల తుళ్లింపుగా అమ్మవారి ఆశీర్వాదం
స్త్రీల అస్తిత్వం, సృజనాత్మకత,
తెలంగాణ సంస్కృతి శోభను సాక్ష్యం చెబుతుంది.

బతుకమ్మా!
నువ్వు పూల పరిమళమే కాదు,
మా భక్తి ప్రపత్తికి ఆధారమూ..
మా పల్లెల గుండె చప్పుడు,
మా మనసుల మధుర స్వరమూ.

## మాజీ ఎంపీ మాలోత్ కవిత పాల్గొన్న కురవిలో ఐదో రోజు అట్ల తద్దే, బతుకమ్మ వేడుకలు



**అక్షర వేదం/కురవి , మహబూబాబాద్ జిల్లా:- సెప్టెంబర్ 25.** మండలకేంద్రంలోని పాఠశాల మైదానంలో రథసేవస్థలంలో దుర్గామాత మండపాన్ని ఏర్పాటు చేసిన ఉత్సవకమిటీ వారి ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా నిర్వహించిన ఐదవరోజు బతుకమ్మ వేడుకలకు హాజరై ప్రసంగించిన మహబూబాబాద్ మాజీయంపి, బిఆర్ఎస్ జిల్లాఅధ్యక్షురాలు మాలోత్ కవిత..

## క్షయ వ్యాధి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు



**అక్షర వేదం/మంథని,సెప్టెంబర్25:** పెద్దపల్లి జిల్లా మంథని బ్లాక్ వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వాణిశ్రీ,జిల్లా టీబి ప్రోగ్రాం అధికారి డాక్టర్ సుధాకర్ రెడ్డి ఆదేశాల మేరకు గురువారం రోజున గద్దలపల్లి పీహెచ్ సిలో 15 ఆమ్ సెంటర్ లకు సంబంధించిన 30 మంది టీబీ ఛాంపియన్ లకు శిక్షణ ఇచ్చారు.ఈ శిక్షణ కార్యక్రమానికి ఇంపాక్ట్ ఇండియా ప్రాజెక్ట్ డిస్టిక్ లీడ్ దేవోజు శ్రీనివాస్ పాల్గొని పెద్దపల్లి జిల్లాలో క్షయ వ్యాధి కేసులు తగ్గించటం కోసం తీసుకోవలసిన చర్యలు ప్రభుత్వం చేపడుతున్న సదుపాయాలు వివరించారు.గతం లో టీబీ వ్యాధి వచ్చి మందులు వాడి వ్యాధి నుండి కోలుకొని నయమైన వారికి టీవీ చాంపియన్స్ గా పిలుస్తారు.ఈ టీబీ వ్యాధి లక్షణాలు వ్యాధి నిర్ధారణకు పరీక్షలు,ట్రీట్మెంట్ గురించి వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మంథని డిప్యూటీ డిఎం హెచ్ఓ,డాక్టర్ రవి,గద్దలపల్లి పీహెచ్ సి వైద్య అధికారి డాక్టర్ సృజన్,ఎం ఎల్ హెచ్ పీస్,హెల్త్ సూపర్ వైజర్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

## చాత్తాద శ్రీ వైష్ణవ సంఘం ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు




**అక్షర వేదం/హన్మకొండ,బాలసముద్రం :-సెప్టెంబర్ 25.** హనుమకొండ జిల్లా బాలసముద్రంలోని ఏకశిలా పార్కు పక్కన ఉన్న శ్రీ సీతారామ ప్రసన్న ఆంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో చాత్తాద శ్రీవైష్ణవ సంఘం హనుమకొండ జిల్లా శాఖ పక్షాన ఘనంగా బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. ఉత్తమ బతుకమ్మలకు బహుమతులు అందించారు.

ఈ కార్యక్రమంలో అధ్యక్షులు పరాంకుశం వెంకట గిరిధర శర్మ,ప్రధాన కార్యదర్శి హరిపురం సునంద,మహిళా ఉపాధ్యక్షురాళ్ళు యదుగురి నిర్మల,కోదాటి శోభారాణి, పరకాల శాఖ మహిళా ఉపాధ్యక్షురాలు నవ్యతారాణి తో పాటు తిరునగిరి దీప్తి, సాయివ్రత తదితరులు పాల్గొన్నారు.

## యూసుఫ్ ను పరామర్శించిన డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి



**అక్షర వేదం/ వనపర్తి** వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షుడు అనీష్ వాళ్ళ తండ్రి యూసుఫ్ రిటైర్డ్ ప్రధానోపా ధ్యాయులు అనారోగ్యంతో ఉన్న విషయం తెలుసుకున్న వనపర్తి నియోజకవర్గ యువ నాయకుడు, ఏఐపిసి నేషనల్ హెడ్ (హెల్త్ కేర్ ప్రొఫెషనల్స్) డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి యూసుఫ్ ని పరామర్శించడం జరిగింది. యూసుఫ్ ఆరోగ్య వివరాలు అనీష్ ను అడిగి తెలుసుకున్నారు

ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నందిమల్ల యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాలు జలదిగ్బంధంలో అటవీ గ్రామాలు






**అక్షర వేదం/మహాముత్తారం సెప్టెంబర్ 25 :** మహాముత్తారం మండలంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు సింగంపల్లి, కనుకునూరు, పెగడపల్లి, బోర్లగూడెం, యత్నారం, రెడ్డిపల్లి అటవీ గ్రామాలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. గురువారం కురిసిన కుండపోత వర్షానికి పెగడపల్లి పెద్దవాగు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో గిరిజన గ్రామాల నుండి రాకపోకలు బంద్ అయినవి. సింగంపల్లి గ్రామాన్ని వరద నీరు చుట్టుముట్టింది. సింగంపల్లి సమీపాన పెద్ద వాగు ఉధృతంగా ప్రవహిస్తునడంతో గ్రామస్తులు భయాందోళనతో వణికి పోతున్నారు. వరద ఎక్కువ అయితే ఊరు కొట్టుకుపోయే అవకాశం ఉందని అధికారులు రక్షణ గోడ నిర్మించాలని కోరారు.బోర్లగూడెం గ్రామంలో వరద ప్రవాహం ఎక్కువై నడిరోడ్డుపై నీరు నిలిచి వాహనాల రాకపోకలకు ఇబ్బందిని కలిగించటంతో పాటు వరద నీరు ఇళ్లలోకి చేరింది. రెండు రోజుల నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు అటవీ గ్రామాల ప్రజలు ఎప్పుడు ఏం జరుగుతుందోనని భయాందోళనతో జీవిస్తున్నారు.

## లంబాడీల సంస్కృతికి ప్రతీక బోగ్ బండారో

**- మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**



**అక్షర వేదం /మహాముత్తారం సెప్టెంబర్ 25 :** మహాముత్తారం మండలం బోర్లగూడెం గ్రామంలో లంబాడీల సంస్కృతికి ప్రతీకైనా బోగ్ బండారో కార్యక్రమంలో మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ పాల్గొన్నారు. పాశ్చాత్య నాగరికతకు అలవాటు పడుతున్నా ఇంకా లంబాడీలు తమ సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకుంటున్నారన్నారు. తరాలు మారుతున్న కట్టుబాట్లు మారలేదని అన్నారు. ఈ సందర్భంగా ఆయనకు లంబాడీ తండా పెద్దలు ఘనస్వాగతం పలికారు. లంబాడీల కట్టుబాట్లు ఎంతో గొప్పవని నేటికి వాటిని పాటిస్తున్నారన్నారు. లంబాడీల ఆరాధ్యదైవమైన శ్రీ బాలాజీ శ్రీశ్రీ హేమాసాత్ మహారాజ్ జగదాంబను దర్శించుకుని పూజలు చేశారు. అనంతరం తొమ్మిది కట్టెల పొయ్యలపై వండిన రకరకాల వంటలను నైవేద్యంగా సమర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కురవి మాజీయంపిటిసి వద్దుల సురేందర్ రెడ్డి తల్లి జయమ్మ మొదటి వర్ధంతి




**అక్షర వేదం/కురవి మండలం:-సెప్టెంబర్ 25.** కురవి మాజీయంపిటిసి వద్దుల సురేందర్ రెడ్డి తల్లి జయమ్మ సంవత్సరీకం మహబూబాబాద్ లో జరగగా హాజరై, వద్దుల జయమ్మ చిత్రపటం ఎదుట నివాళులు అర్పించిన టియుడబ్ల్యూజే(ఐజేయు) మహబూబాబాద్ జిల్లాఅధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్, సీనియర్ జర్నలిస్ట్ ఆమెడ శ్రీధర్...

## ఆర్ కృష్ణయ్య సమక్షంలో సంగిశెట్టి సంపత్ కుమార్ జన్మదిన వేడుకలు..

**కేక్ కట్ చేసి ఆర్ కృష్ణయ్య ఆశీస్సులు తీసుకున్న సంపత్ కుమార్..**



**అక్షర వేదం,హైదరాబాద్:** బీసీ సంఘం తెలంగాణ స్టేట్ స్టూడెంట్స్ సెక్రెటరీ సంగిశెట్టి సంపత్ కుమార్ జన్మదిన వేడుకలు విద్యానగర్ బిసి భవన్ లో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కేక్ కట్ చేసిన సంపత్ కుమార్ అనంతరం ఆర్ కృష్ణయ్య ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆర్ కృష్ణయ్య మాట్లాడుతూ బిసిల సమస్యల పరిష్కారం కోసం యువత ముందుకు వచ్చి పోరాడాలని సూచించారు. సంపత్ కుమార్ మాట్లాడుతూ బీసీలకు విద్యా ఉద్యోగ ఆర్థిక అభివృద్ధి కోసం పోరాటం చేస్తున్న ఆర్ కృష్ణయ్య నేతృతంలో పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వంశీ, ఎం శ్రీకాంత్, జి రాజ్ కుమార్, ఎం సురేష్, జి యుగంధర్, కే సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.